


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 12-08-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 267 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం
# వై.యస్.ఆర్ సున్నా వడ్డీ

**9.48 లక్షల స్వయం సహాయక సంఘాలకు ప్రయోజనం రూ. 1353.76 కోట్లు సున్నా వడ్డీ జమా**



అమలాపురం, (విజయభాను న్యూస్) : మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీతో ఆర్థిక చేయూత లభిస్తుందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రకాశం జిల్లా అమలాపురం పట్టణంలో వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని అక్క చెల్లెమ్మలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను "ప్రజా సంకల్ప యాత్ర" లో చూసి వారి ఉజ్వల భవిష్యత్ కోసం "వై.యస్.ఆర్ సున్నా వడ్డీ " పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమమైన "నవరత్నాల" లో వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకాన్ని చేర్చడం జరిగిందని అన్నారు. ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడు తుందన్నారు. ఈ ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా అక్క చెల్లమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలానే ఉద్దేశం తో ఈ పథకంను తీసుకువచ్చా మని చెప్పారు . 2021-22 ఆర్థిక సంవత్సరంలో సకాలంలో వాయిదా చెల్లించిన అన్ని సంఘాలకు సున్నా వడ్డీ వర్తిస్తుందని, సంఘం అప్పు నిల్వలో రూ.3 లక్షల వరకు సున్నా వడ్డీ వర్తిస్తుందని తెలిపారు. క్యాష్ క్రెడిట్ లిమిట్ ద్వారా అప్పు పొందిన సంఘాలు ప్రతి నెలా, గత నెలాఖరు నాటికి ఉన్న అప్పు నిల్వలలో కనీసం 3శాతం ప్రస్తుత నెలలో చెల్లించి ఉండాలని పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వమే నేరుగా స్వయం సహాయక సంఘం అప్పు ఖాతాకు జమచేయడం జరుగుతుందని చెప్పారు. ఒక వేళ అప్పు ఖాతా క్లోజ్ అయితే సంఘం పొదుపు ఖాతాకు జమచేయబడుతుందని వివరించారు. అంతేకాకుండా ప్రస్తుతం స్వయం సహాయక సంఘాలకు ఇస్తున్న బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లను 13.50 శాతం నుండి 9.50 శాతానికి తగ్గించే విధంగా రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో మాట్లాడటం జరిగిందని సీఎం తెలిపారు. దీనివలన చాలా సంఘాలు అధిక మొత్తంలో తక్కువ వడ్డీ రేటుతో రుణాలను పొంది సుస్థిరమైన జీవనోపాదులు ఏర్పాటుచేసుకొని తద్వారా సంఘ సభ్యులు ఆర్థిక పరిపుష్టిని సాధించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే మూడు విడతలుగా అర్హత గల స్వయం సహాయక సంఘాలకు

తరువాయి 2లో..

# జూనియర్ సివిల్ జడ్జిగా పొడిపిరెడ్డి వివేక్ వర్ధన్

**ఆనందంలో కుటుంబ సభ్యులు**

**న్యాయవాదులు, న్యాయవాద సంఘాలు అభినందనలు**



మురళీనగర్ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లాకు చెందిన యువ న్యాయవాది పొడిపిరెడ్డి వివేక్ వర్ధన్ ఇటీవల హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి - 2022 పరీక్షల్లో అర్హత సాధించారు. జూలై 6న హైకోర్టు ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్టర్ ఆయనను జూనియర్ సివిల్ జడ్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలోని సబ్బవరంలో ఉన్న దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ విద్యార్థిగా 2019 లో లా డిగ్రీ ని పూర్తి చేసి న్యాయవాద పట్టా పొందారు. ఆ తర్వాత సీనియర్ అడ్వకేట్ పుర్రే అప్పారావు దగ్గర జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. ఈయన హైకోర్టు నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలకు రెండు మార్లు హాజరయ్యారు. 2020, 2021లో విఫలమయ్యారు. మూడో దఫా ఇటీవల గట్టిగా ప్రయత్నం చేసి జూనియర్ సివిల్ జడ్జిగా అర్హత సాధించారు. విజయనగరం జిల్లా ఎస్ కోట మండలం కొట్టం గ్రామంకు చెందిన వీరి తల్లిదండ్రులు పి.వి.ఆర్. మూర్తి, పి. అరుణ కుమారి, పెద్ద సోదరుడు పి.వికాస్ ఐఓసి సీనియర్ మేనేజర్ గా ఉద్యోగం చేస్తున్నారు. తండ్రి పివిఆర్ మూర్తి విశాఖ పోర్టు ట్రస్ట్ అథారిటీలో ఉద్యోగిగా పదవి విరమణ చేశారు. తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశాఖ మురళీనగర్ లో నివాసం ఉంటున్నారు. జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులైన వివేకవర్ధన్ కు పలువురు న్యాయవాదులు,న్యాయవాద సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఐదు దశాబ్దాల తర్వాత..
# మళ్లీ జాబిల్లిపైకి దూసుకెళ్లిన రష్యా రాకెట్

**మన చంద్రయాన్-3 కంటే ముందే ఇది జాబిల్లి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయ్యే అవకాశాలు ఇస్రో అభినందనలు**



మాస్కో: దాదాపు ఐదు దశాబ్దాల తర్వాత చంద్రుడిపైకి రష్యా మళ్లీ ప్రయోగం చేపట్టింది. జాబిల్లి దక్షిణ ధ్రువమే లక్ష్యంగా 'లునా - 25' పేరుతో రాకెట్‌ను ప్రయోగించింది. ఆ దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్‌కాస్మోస్ విడుదల చేసిన చిత్రాల ప్రకారం.. మాస్కోకు తూర్పున 3,450 మైళ్ల దూరంలోని వోస్తోక్నీ కాస్మోడ్రోమ్ ప్రాంతం నుంచి శుక్రవారం వేకువజామున 2.10 గంటలకు

తరువాయి 2లో..

## ఉత్తరాంధ్ర భూములు, ఆస్తులపై
# వైకాపా నేతల కళ్లు పడ్డాయి

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : విశాఖ పర్యటనలో భాగంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇవాళ రుషికొండ దగ్గరకు వెళ్లారు. దగ్గరకు వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కాలినడకన వెళ్లి రోడ్డు మీద నుంచి పరిశీలించారు. పవన్ వెంట జనసైనికులు భారీ సంఖ్యలో వచ్చారు. పవన్ వాహనాలను కూడా పోలీసులు అనుమతించలేదు. దీంతో జనసైనికులు వాగ్వాదానికి దిగడంతో హైటెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. మీడియాకు రుషికొండను

తరువాయి 2లో..

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

అహ్మదాబాద్: ప్రధాని మోదీ డిగ్రీ అంశంలో వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేసి తమ విశ్వవిద్యాలయానికి పరువునష్టం కలిగించాయని గుజరాత్ యూనివర్సిటీ దాఖలు చేసిన కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌కు ఊరట లభించలేదు. ఈ కేసులో వీరిపై చర్యలు తీసుకోకుండా స్టే ఇచ్చేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరించింది. "ఈ కేసులో మీ వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు మెట్రోపాలిటన్ కోర్టు ఎదుట హాజరవుతామని మీరిద్దరూ సెషన్స్ కోర్టులో హామీ ఇచ్చారు. కానీ మీరు కోర్టుకు రావట్లేదు" అని ఈ సందర్భంగా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ కేసులో కేజ్రీవాల్, సంజయ్ సింగ్‌కు వ్యతిరేకంగా మెట్రోపాలిటన్ కోర్టు తీసుకుంటున్న చర్యలపై స్టే ఇవ్వబోమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పరువు నష్టం కేసులో విచారణ నిమిత్తం ఆగస్టు 11న మెట్రోపాలిటన్ కోర్టుకు

తరువాయి 2లో..






# జిల్లాలో ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.49.77 కోట్లు లబ్ధి

**- జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం మహిళల పాలిట వరమని, ఆ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని మంచి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకంలో భాగంగా స్వయం సహాయ సంఘాల సభ్యులకు నాలుగవ విడత నిధులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ,గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దక్షిణ

తరువాయి 2లో..



# మంచి నీటి సమస్య పరిష్కరించాలని వినతి



ములగాడ( విజయభాను న్యూస్) : పశ్చిమ నియోజకవర్గం 60వ వార్డు పరిధిలో ఉన్న అశోక్ నగర్ స్లమ్ ఏరియా ఇందిరా కాలనీ స్లమ్ ఏరియాలో కొండవాలు ప్రాంతంలో ప్రజలకు మంచి నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం అధికారి ఏ ఇ కనకరాజు కు శుక్రవారం వైకాపా సీనియర్ నాయకులు ఆడారి హరీష్ వినతి పత్రాన్ని అందజేశారు. తరచూ ఉదయాన్నే వచ్చే మున్సిపల్ మంచినీళ్లు తక్కువ రావడంతో ఆ ప్రాంత ప్రజలు నీళ్లు చాలక ఇబ్బంది పడే సమస్య ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని స్థానికుల అభ్యర్థన మేరకు మంచినీటి సమస్య పరిష్కరించాలనికోరుతూ మున్సిపల్ వాటర్ ఏఈ కనకరాజు ను కలిసి ఆ ప్రాంతంలో ఉన్న మంచినీటి సమస్యని వారికి వివరించి వినతి పత్రం అందజేయడం జరిగిందని పశ్చిమ నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు ఆడారి హరీష్ తెలిపారు.

## ఫ్రైడే డ్రైడే పాటించాలి



గాజువాక(విజయభానున్యూస్): జోన్ 6 పరిధిలోని 66వ వార్డు కైలాస్ నగర్ మహిళా రైతుబజార్ వద్ద శుక్రవారం నిర్వహించిన డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో జోన్ - 6 కమీషనర్ పొందూరు సింహాచలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర సీజనల్ వ్యాధుల నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. కార్య క్రమంలో శానిటరి సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

రావాలని గతంలో కోర్టు వీరికి సమన్లు జారీ చేసింది. ఈ సమన్లను సవాల్ చేస్తూ వీరిద్దరూ సెషన్స్ కోర్టులో రివిజన్ అప్లికేషన్ దాఖలు చేశారు. వీరి అభ్యర్థనను సెషన్స్ కోర్టు తిరస్కరించడంతో గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా.. తాజాగా అక్కడ కూడా ఊరట లభించలేదు. ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ సర్టిఫికెట్ చూపించాల్సిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు ఈ ఏడాది మార్చిలో తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఆ సమాచారం ఇవ్వాలంటూ ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఆదేశాలను తోసిపుచ్చింది. ఈ కేసులో సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగ పరిచారంటూ కక్షిదారు అరవింద్ కేజ్రీవాల్‌కు రూ.25 వేలు జరిమానా విధించింది. అయితే, ఈ తీర్పు తర్వాత తమ విద్యాలయాన్ని లక్ష్యంగా చేసుకొని కేజ్రీవాల్, సంజయ్ అవమానకర వ్యాఖ్యలు చేశారని గుజరాత్ వర్సిటీ వీరిపై పరువు నష్టం దావా వేసింది.

## గంగవరం అదాని పోర్టు కార్మికుల సమస్య పరిష్కారానికి ఎంపీ ఎమ్మెల్యే లే బాధ్యత వహించాలి

-మాజీ ఎమ్మెల్యే పల్లా డిమాండ్

-ఉద్యమానికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన పల్లా శ్రీనివాసరావు.





గాజువాక ( విజయభాను న్యూస్) : 39 రోజులుగా గంగవరం అదాని పోర్ట్ కార్మికులు చేస్తున్న న్యాయమైన, ధర్మమైన పోరాటాని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి కార్మికుల సమస్యను అతి త్వరగా పరిష్కరించేటట్లు స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, విశాఖ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ బాధ్యత వహించాలని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారంతో 39 రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న గంగవరం అదాని పోర్టు కార్మికులకు సంఘీభావం తెలిపి లక్షరూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అండతోనే ఆదాని పోర్ట్ యాజమాన్యం కార్మికుల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు. ఉద్యమం స్వరూపం మారితే దానికి పూర్తి బాధ్యత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే వహించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం అదాని పోర్ట్ యాజమాన్యానికి వత్తాసు పలకడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, నాయకులు పులి వెంకటరమణారెడ్డి. కోవిరి హరికృష్ణ, కదిరిపోలి రాజు, గోమాడ వాసు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బాల్ బ్యాట్మెంట్ పోటీలు

పరవాడ:- జి శ్రీనివాస్, వై దివాకర్ ఇరువురు రైల్వే బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల జ్ఞాపకార్థం ఆంధ్ర , తెలంగాణ రెండు రాష్ట్రాల బాల్ బ్యాడ్మి బ్యాడ్మింటన్ ఇన్విటేషన్ టోర్నమెంట్ గోపాలపట్నం లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ నందు 12 13 తేదీలలో జరుగుతుంది అని పేర్కొన్నారు. దీనిని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా బెహరా భాస్కర రావు కో ఆప్షన్ నెంబర్ ఆఫ్ జీవీఎంసీ , డాక్టర్ వై శ్రీనివాసరావు అడిషనల్ కమిషనర్ ఆఫ్ జీవీఎంసీ. ఏ వెంకట్రావు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పాల్గొంటారు. ఈ టోర్నమెంట్లో రెండు రాష్ట్రాల నుండి 21 టీములు పాల్గొంటున్నాయి ఈ టోర్నమెంటును స్టూడెంట్ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్ ఎస్ ప్రకాష్,వైస్ ప్రెసిడెంట్ ప్రభుజీ తెలియజేస్తూ ఉన్నారు. దీనికి సెక్రెటరీగా పి రమణ, ట్రెజరర్ గా కొండలరావు మరియు పి రంగారావు వైస్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్నారన్నారు..

# మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీ




నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఎన్నో విధాలా కృషి చేస్తోందని అందులో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రధానమైనదని పేర్కొన్నారు. మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీతో ఆర్థిక చేయూత లభిస్తుందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో సకాలంలో వాయిదా చెల్లించిన అన్ని సంఘాలకు సున్నా వడ్డీ వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని 31,660 స్వయం సహాయక సంఘాల్లోని అక్కచెల్లమ్మలకు నాలుగవ విడత సాయంలో భాగంగా రూ.49.77 కోట్ల ప్రయోజనం చేకూరిందని తెలిపారు. విశాఖపట్టణం జిల్లా రూరల్ పరిధిలోని ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లోని 4,887 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.7.03 కోట్లు, అర్బన్ పరిధిలో 26,773 సంఘాలకు గాను రూ.42.75 కోట్లు మొత్తం కలిపి రూ.49.77 కోట్లు మహిళా సభ్యుల ఖాతాలకు జమయ్యాయని పేర్కొన్నారు.

మహిళలకు అగ్రస్థానం కల్పిస్తూ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. రేఖవాణిపాలెంకు చెందిన ఎ.మణి మాట్లాడుతూ వైయస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా వస్తున్న సొమ్మును పాల వ్యాపారం చేసుకోవడానికి ఉపయోగిస్తున్నా అన్నారు. తనకు 4వ విడత ద్వారా 12,500 లబ్ది చేకూరుతుందన్నారు.

నాన్న కి ఫించను అందుతుందని 1వ తేది తెల్లవారుజామున వాలంటీరు తలుపు తట్టి ఫించను ఇస్తున్నారని, చాలా సంతోషంగా ఉందన్నారు. వేములవలసకు చెందిన కె.జానకి మాట్లాడుతూ తమ కుటుంబం వడ్రంగి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తారని, వైయస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా అందుతున్న సొమ్ము మాకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తన కొడుకుకి ఫీజు రీయంబర్స్మెంట్ వచ్చిందని, అమ్మగారికి వైయస్ఆర్ ఫించన్ అందుతుందన్నారు. తనకు వైయస్ఆర్ ఆసరా ద్వారా 13,500 కూడా లబ్ది చేకూరిందన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మహిళా సంఘ సభ్యులకు జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులతో కలిసి సున్నావడ్డీ పథకం మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఎ పిడి శోభారాణి, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పీడీ కె.వి. పాపునాయుడు, వివిధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీ

వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీని నేరుగా అక్క చెల్లెమ్మల తరపున బ్యాంకులకు చెల్లించడం జరిగిందని చెప్పారు.

అక్కచెల్లెమ్మలు సంతోషమే ముఖ్యం..

పేదింటి అక్కచెల్లెమ్మల మీద వడ్డీభారం పడకూడదు. మహిళల జోవనోపాధి మెరుగుపడేలా బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించిన రూ.1,353.76 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ చేస్తున్నాం. అక్కచెల్లెమ్మలు సంతోషంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుంది. మహిళా పక్షపాత ప్రభుత్వంగా అడుగులు వేశామన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.

దేశ చరిత్రలోనే చరిత్ర సృష్టించాం..

దేశ చరిత్రలోనే ఇలాంటి పథకం మరెక్కడా లేదు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం తీసుకొచ్చాం. పేద పిల్లల చదువులకు అయ్యే ఖర్చు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చేశాం. పేదరికం నుంచి బయటపడాలంటే చదువే ఆయుధం. వైఎస్సార్ చేయూత ద్వారం 14వేల 129 కోట్లు అందిచామన్నారు. వసతి దీవెన కింద ప్రతీ ఏటా రూ.20వేలు ఇస్తున్నాం. పేదలకు 30 లక్షల ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాం. ఈ స్థాయిలో గతంలో ఇళ్ల పట్టాలు గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేదు. ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా 22 లక్షల ఇళ్లు కూడా కట్టిస్తున్నాం. గతంలో ఏ ప్రభుత్వం కూడా మహిళలకు ఇంతటి మేలు చేయలేదు.

ఇది మన ప్రభుత్వ ఘన చరిత్ర..

దేశంలోనే కనీవినీ ఎరుగని రీతిలో వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చాం. సూర్యోదయం కంటే ముందే వలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్లు అందిస్తున్నారు. నాలుగేళ్ల కాలంలో 2లక్షల 31వేల 123 కోట్లు ఇచ్చాం. బాలింతల కోసం 2వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. బాలింతల కోసం గత ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.400 కోట్లే. ఇది మన ప్రభుత్వం సృష్టించిన చరిత్ర అని తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో 50 శాతం పదవులు మహిళలకే ఇచ్చాం.

దిశ పోలీసు స్టేషన్లు, దిశ యాప్‌ను తీసుకువచ్చాం. కోటి 24లక్షల మంది దిశ యాప్‌లో రిజిస్టర్ అయ్యారు. దిశ యాప్ ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తున్నాం. ఫోన్ చేసిన నిమిషాల వ్యవధిలోనే పోలీసులు వచ్చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ అమ్మ మరియు రామాలయం దేవస్థానం ధర్మకర్తల మండలి పదవి ప్రమాణ స్వీకారం



ముఖ్య అధితిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు ఆంధ్ర ప్రదేశ్ ధార్మిక పరిషత్ వారి ఉత్తర్వులు అనుసరించి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం పరిధిలో 27వార్డ్ దొండపర్తి ఏరియాలో వేంచేసియున్నశ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మ & రామాలయం దేవస్థానం నూతన ధర్మకర్తల మండలిని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమాం ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారిని రమాభాయి ధర్మ కర్తల మండలి సభ్యులచే పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మ కర్తల మండలి సభ్యులుగా పాలికల సోమినాయుడు, గనివాడ విమల కుమారి, చిల్లా మంగ దేవి, చిట్టిబోయిన శివ శంకర్ కుమార్, సింహాద్రి లక్ష్మి, అంగటి కుమారి, గంట్యాడ రామారావు & ఎక్స్ ఆఫీసియో మెంబర్ పి. సుబ్రహ్మణ్యం (అర్చకులు ) ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ పాలికల సోమునాయుడులి ని పై సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభ్యులందరినీ అభినందిస్తూ సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ ఆలయ పరిరక్షణకై శ్రమిస్తూ భక్తుల మన్నలను పొందెలాగ ప్రభుత్వమునకు, దేవాలయానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీస్కొనిరావాలని ఆకాంక్షిస్తూ సుభాభినందనలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో 27వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, స్టేట్ యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత & నూకరాజు, 31వార్డ్ కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, స్టేట్ డైరెక్టర్ లు పద్మనాభ అమ్మాజీ, సకాలభక్తుల ప్రసాద్ రావు, JCS ఇంచార్జ్ కర్రి నీలకంఠం, శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ చైర్మన్ వడ్డాది దిలీప్ కుమార్, సింహాచలం దేవస్థానం ట్రస్టీ సంపంగి శ్రీనివాస్, మరియు వైస్సార్సీపీ నాయకులు లండా రమణ, బొడ్డేటి ప్రసాద్, బోణి దేవా, కిషోర్, అరుగుల రాజు, సాగర్, అజయ్ రెడ్డి, మధు రెడ్డి. అనిల్, అప్పలరెడ్డి, వెంకటేష్, త్రినాథ్, నర్సింగరావు, విజయ్, అంగటి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, మణికంఠ, ప్రసాద్, సాయి, వైస్సార్సీపీ కార్యకర్తలు, ధర్మకర్తల మండలి వారి బంధువులు, మిత్రులు సమక్షమున ప్రమాణ స్వీకారం దిగ్విజయంగా జరిగింది. పాల్గొన్న అందరికీ ప్రసాదం అందచేయగా దేవస్థానం ఏర్పాట్లు పై అందరూ హర్షం వ్యక్తంచేశారు.

## ఐదు దశాబ్దాల తర్వాత..

# మళ్లీ జాబిల్లిపైకి దూసుకెళ్లిన రష్యా రాకెట్

‘లునా - 25’ నింగిలోకి దూసుకెళ్లింది. కేవలం ఐదు రోజుల్లోనే ఇది చంద్రుడి కక్ష్యలోకి చేరనుంది. ఆ తర్వాత జాబిల్లి పై ఎవరూ చేరని దక్షిణ ధ్రువంలో.. మరో 3 లేదా 7 రోజుల్లో ల్యాండర్‌ను దిగేలా ఈ ప్రయోగం చేపట్టారు. అన్ని అనుకూలంగా జరిగితే ఆగస్టు 21వ తేదీన ఈ ల్యాండర్ చంద్రుడిపై అడుగుపెట్టనున్నట్లు రోస్‌కాస్మోస్ అధికారులు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆ తర్వాత ఏడాది పాటు ఇది జాబిల్లిపై పరిశోధనలు జరపనుంది. 1976 తర్వాత రష్యా చేపట్టిన తొలి లూనార్ ల్యాండర్ ప్రయోగం ఇదే. ఇప్పటివరకు ఏ దేశ అంతరిక్ష నౌక కూడా చేరుకోని చంద్రుడి దక్షిణ ధ్రువంపై ‘చంద్రయాన్-3’ ద్వారా సాఫ్ట్ ల్యాండింగ్ చేసి చరిత్ర సృష్టించాలని భావిస్తున్న ఇస్రోకు . ‘లునా-25’ ప్రయోగంతో రష్యా పోటీ ఇస్తోంది. చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఆగస్టు 23న ల్యాండ్ కానుండగా.. అంతకంటే ముందే రష్యా పంపిన లూనా-25 అక్కడే అడుగుపెట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే, చంద్రయాన్-3 మాదిరి కాకుండా ఇది కేవలం ల్యాండర్ మిషన్ మాత్రమే. కేవలం 30 కేజీల పేలోడ్‌ను మోసుకెళ్తోంది. ఇందులో చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించేందుకు అవసరమయ్యే రోబోటిక్ చేతులు, డ్రిల్లింగ్ హార్డ్‌వేర్‌తో పాటు ఇతర శాస్త్రీయ పరికరాలు ఉన్నాయి.

చంద్రయాన్-3కి ఇబ్బందులుంటాయా?

జాబిల్లి దక్షిణ ధ్రువంలో గణనీయమైన పరిమాణంలో మంచు ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అక్కడ ల్యాండింగ్ సవ్యంగా జరిగితే ఆక్సిజన్, ఇంధనం, నీరు వంటి వనరులపై సమాచారం సేకరించే అవకాశం లభిస్తుంది. ఈ క్రమంలోనే దక్షిణ ధ్రువంపై ఆగస్టు 23 కంటే ముందే లూనా-25 ల్యాండర్ దిగితే అక్కడ అడుగుపెట్టిన తొలి దేశంగా రష్యా చరిత్ర సృష్టించనుంది. అయితే చంద్రయాన్-3, లూనా-25 రెండూ దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయితే అవి ఢీకొనే ప్రమాదం ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై రష్యా స్పష్టతనిచ్చింది. ఈ రెండు అంతరిక్ష సంస్థలు ల్యాండింగ్ చేయాలనుకున్న ప్రాంతాలు వేర్వేరని పేర్కొంది. అందువల్ల అవి ఢీకొనే ప్రమాదం లేదని వెల్లడించింది. ఇక, చంద్రయాన్-3లో ల్యాండర్, రోవర్ ప్రొపల్షన్ మాడ్యూల్స్ ఉన్నాయి. గతంలో చంద్రయాన్-2 ప్రయోగం సందర్భంగా ఇస్రో పంపించిన ఆర్బిటర్ ఇంకా కక్ష్యలో తిరుగుతోంది. చంద్రయాన్-3కి కూడా అదే ఆర్బిటర్‌ను వినియోగించుకోనున్నారు. ఇక, చంద్రయాన్-3 పంపే ల్యాండర్ జాబిల్లిపై 14 రోజుల పాటు పరిశోధనలు చేయనుంది. రష్యా పంపే లూనా-25 ఏడాదిపాటు జాబిల్లి ఉపరితలంపై పనిచేయనుంది.

ఇస్రో అభినందనలు

లూనా-25ని విజయవంతంగా ప్రయోగించడంపై రష్యా అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్‌కాస్మోస్‌కు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అభినందనలు తెలియజేసింది. “ఈ అంతరిక్ష ప్రయాణంలో మనకు మరో మీటింగ్ పాయింట్ ఉండటం అద్భుతం” అని ట్విటర్‌లో రాసుకొచ్చింది. చంద్రయాన్-3, లూనా-25 మిషన్లు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించింది.

## ఉత్తరాంధ్ర భూములు, ఆస్తులపై వైకాపా నేతల కళ్లు పడ్డాయి

చూపించిన పవన్.. ఈ సందర్భంగా జగన్‌పై మండిపడ్డారు. ఉత్తరాంధ్రను దోపిడీ చేస్తున్నారని, ఉత్తరాంధ్ర భూములు, ఆస్తులపై వైసీపీ నేతల కళ్లు పడ్డాయని ఆరోపించారు. వైసీపీ నేతల దోపిడీ గురించి ప్రజలందరికీ తెలియాలని, రుషికొండకు అన్ని అనుమతులు వచ్చాయా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని, క్యాంప్ ఆఫీస్ కోసం రుషికొండను తవ్వేశారని ఆరోపించారు. జగన్‌కు ఎన్ని ఇల్లు కావాలని ప్రశ్నించారు. తెలంగాణను కూడా ఇలాగే దోపిడీ చేశారని, అందుకే తన్ని తరిమేశారని తెలిపారు. రుషికొండలో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించారని, చట్టాలను రక్షించాల్సిన పాలకులే చట్టాలను ఉల్లంఘిస్తున్నారని పవన్ ఆరోపించారు. రుషికొండను దశాబ్ధాలుగా కాపాడుకున్నామని, తుపాన్లు వచ్చినప్పుడు రుషికొండ కాపాడుతోందన్నారు. మూడు రాజధానులు అంటున్నారని, ఒక్క రాజధానికే దిక్కు లేదని ఆరోపించారు. కిర్లంపూడిలో క్యాంప్ ఆఫీస్ పెట్టుకోవచ్చని, రుషికొండను తవ్వడం ఎందుకని ప్రశ్నించారు. పవన్ రుషికొండ పర్యటనలో అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించారు. పవన్ వెంట ఎనిమిది వాహనాలు మాత్రమే వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. దీంతో రుషికొండ వద్దకు తమకు వెళ్లనియడం లేదని జోడిగుళ్ళపాలెం దగ్గర పోలీసులతో జనసేన నాయకులు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జోడుగుల్ల పాలెం నుంచి రుషికొండ వద్దకి పవన్ వెళ్లారు. అభిమానులకి అనుమతి నిరాకరించారు. అయినా పెద్ద సంఖ్యలో జనసైనికులు తరలివచ్చారు. పవన్ రుషికొండ పర్యటనకు చివరి నిమిషంలో షరతులతో కూడిన అనుమతి పోలీసులు జారీ చేశారు. లా అండ్ ఆర్డర్‌కి ఇబ్బంది కలిగించేలా ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని తెలిపారు.

## రూ.1.92 కోట్లతో కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మౌలిక వసతుల కల్పనలో జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 2వ జోన్, 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ దుర్గమ్మ గుడి వద్ద కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా సుమారు 1000 మంది కెపాసిటీ కలిగిన మూడంతస్తుల కళ్యాణమండపం నిర్మాణానికి రూ.192 లక్షలతో శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడంతోపాటు ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు తీర్చడంలో ముందున్నామన్నారు. ఇప్పటికే ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందని, ఇంకా ఎంతో అభివృద్ధి చెందవలసి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు జి. శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, జివిఎంసి ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## టిడ్కో గృహ నిర్మాణ ప్రాంతాలలో పూర్తి స్థాయి మంచి నీటి వసతులు

### టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఏ.పి.టిడ్కో ఛైర్మెన్.జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా భానోజితోట, అచ్చం నాయుడు లోవ, పెద గంట్యాడ బి.సి.కాలనీలో మూలగడ లే అవుట్ లలో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి తుది దశ నిర్మాణ పనులు మరియు ఆయా ప్రాంతాలకు సంబంధించి పూర్తి స్థాయిలో మంచి నీటి సరఫరా అందించే విధముగా పనులను టిడ్కో ఇంజినీరింగ్ మరియు మునిసిపల్ వాటర్ సప్లై అధికారులతో కలిసి సంయుక్తంగా పనుల పరిశీలనా కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. తదుపరి ఆయా ప్రాంతాలలో నిర్మిస్తున్న వై.యెస్.ఆర్ జగన్నన్న నగర్ జింత్రీ గృహా సముదాయాలను టిడ్కో ఇంజనీర్లుతో కలసి పరిశీలించి పూర్తి స్థాయి సదుపాయాలతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ ఎలెక్ట్రిఫికేషన్ మరియు మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఈ రెండు నెలల్లో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనది. అనంతరం నిర్మాణం లో ఉన్నటువంటి ప్రాంతాలలో గృహ సముదాయాలను పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్ లలో మిగిలిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మరియు లబ్దిదారులకు అందజేత అనేటటువంటి విషయాలపై విలువైనటువంటి సూచనలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. అనంతరం టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా ఋణసదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ వారు, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ మరియు టిడ్కో సి.ల్.టి.సి అందరూ సమన్వయము చేసుకొంటూ లబ్దిదారులకు ఋణ మంజూరులో తమ వంతు కృషి చేయాలని కోరడమైనది. పైన తెలిపిన ఈ కార్యక్రమములో టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ.డి.నరసింహ మూర్తి గారు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.సుధాకర్, మునిసిపల్ వాటర్ సప్లై అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మృతిని కుటుంబంనాకి కోటినష్ట పరిహారం చెల్లించాలి

### సిఐటీయూ గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్



పరవాడ:- సింహాద్రి ఎన్టీపీసీలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎన్టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.. ఈ సందర్భంగా ఎన్ టి పి సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్ టి పి సి యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం నిర్లక్ష్యంగా ఉండడం వలన ఈ ప్రమాదం జరిగిందని కనీసం మెయింటినెన్స్ పనులు కూడా చేపట్టకుండా కన్వీనర్ బెల్ట్ ట్రాక్ వే కుప్పకూలిన పరిస్థితి ఏర్పడింది అంటే భద్రతా వైఫల్యం కనిపిస్తుందని యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహారత్న పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలు భద్రతా వైఫల్యం చెందడం దుర్మార్గం అన్నారు వెంటనే మరణించిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు అనంతరం గాయపడ్డ కార్మికులను గాజువాక ఆర్కే హాస్పిటల్ లో గని శెట్టి పరామర్శించారు కార్మికులను ప్రమాదాల గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.. వాళ్ళ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడారు అసిఫ్ కార్మికుడు కుడి చేయ బాగా దెబ్బతిన్నని డాక్టర్లు తెలిపారు.. ఎస్.కె. ఉడికుల్ నడుం దెబ్బతోందని ఇద్దరికీ సర్జరీ చేస్తారని తోటి కార్మికులు తెలిపారు మెరుగైన వైద్య సేవలు కార్మికులకు అందజేసి జీతాలు ప్రతినెల చెల్లించాలని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఎన్ టి పి సి యాజమాన్యం వైఫల్యంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నట్లు గనిశెట్టి తెలిపారు ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ భద్రతా వైఫల్యం పై కేసు నమోదు చేయాలని పరవాడ పోలీసులు ఎన్టిపిసి యాజమాన్యంపై నిర్లక్ష్యం భద్రత వైఫల్యంపై కేసు నమోదు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## యువగళంపై హర్షం వ్యక్తం చేసిన నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం. విజయభాను న్యూస్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర నేటికీ 2400 కిలోమీటర్ల సుదీర్గ ప్రయాణం చేయడం పట్ల వేములవలస ఉపసర్పంచ్ యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన లక్ష్య చేద నలో నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లో మమేకమైన యువ నాయకుడు లోకేష్ బాబు మంచి పేరు తెచ్చుకుంటున్నారని అభినందించారు. రాబోయే ఎన్నికల్లో టి డీ పి విజయం ఖాయమని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అభిప్రాయపడ్డారు.

## రావాడ లోనా భూమి నా దేశము



పరవాడ:- నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా రావాడ,పంచాయతీ ధర్మారాయుడుపేట హైస్కూల్ నందు ఈరోజు అమరవీరులకు నివాళులర్పిస్తూ, మొక్కలు నాటుట, జరుగుబడింది. ఈ కార్యక్రమంలో, పరవాడ మండలం వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు గారు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు , రావాడ పంచాయతీ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు , రావాడ పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లా గోవింద్ , రావాడ పంచాయతీ సెక్రెటరీ అనురాధ , ఫీల్డ్ అసిస్టెంట్ సిరిపురపు,రాజేశ్వరి , మరియు వాలంటీర్లు ఎనర్జీఎస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నా భూమి - నా దేశం -నేల తల్లి కి నమస్కారం - వీరులకు వందనంలి కార్యక్రమం లో భాగంగా పద్మనాభం మండలం రేవిడి, వెంకటాపురం,. బి ఆర్ తానవలస, బుద్ధివలస గ్రామ పంచాయతీల వద్ద సామూహిక కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శిలా ఫలకఆవిష్కరణ ,మొక్కలు నాటుట ,మాతృదేశ మట్టి సేకరణ మొదలగు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో మండల అద్యక్షులు కే.రాంబాబు , జడ్పిటిసి సభ్యులు గిరిబాబు , కోరాడ లక్ష్మణ్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.విజయ కుమార్ , సర్పంచులు, యం.పీ.టి.సి. లు మరియు ఇతర మండల అధికారులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు .

## భూగర్భ జలాలను కాపాడుకోవాలి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ భూగర్భ జలాలను కాపాడుకుంటేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని పలువురు స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పుష్కలంగా ఉండాలంటే వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని వారు సూచించారు. నెహ్రూ యువ కేంద్ర (ఎన్ వై కే) భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్షపు నీటిని ఒడిసి పట్టు అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు జిల్లా యువ అధికారి జి మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వక్తులు పలు అంశాలపై సూచన చేశారు. నీటిని ఏ విధంగా పొదుపు చేయాలి, ఎంత మేరకు ఖర్చు చేయాలి, వర్షపు నీటిని ఏ పద్ధతిలో భద్రపరచవచ్చు అనే అంశాలను వక్తలు విద్యార్ధులకు సూచించారు ఈ సందర్భంగా మేరీ మిట్టి మేరీ దేశ్ ప్రతిజ్ఞ చేసి ఐక్యతను చాటుకున్నారు అనంతరం సిఆర్పిఎఫ్ దళం తీసుకొచ్చిన మొక్కలను విద్యార్థులకు బహుకరించారు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల, డ్వామ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. ఆంజనేయులు, సి.ఆర్ పి.ఎఫ్ 198 బెటాలియన్ కమాండెంట్, రాజేష్ పాండే డిప్యూటీ కమాండెంట్ భగత్ సింగ్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్. నాగేశ్వరరావు, ధరణి సొసైటీ వ్యవస్థాపకులు బి.హరి వెంకటరమణ, సమాజ హిత వ్యవస్థాపకులు కేవీఎస్ నరసింహులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత ఆర్.లీలా ప్రసాద్ రెడ్డి, లెక్చరర్ వై వెంకటరావు తదితరులు ప్రసంగించారు.

## ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా జగదీష్ కుమార్

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాడుగుల కామేశ్వరరావు అనారోగ్య కారణంగా మెడికల్ లీవ్ పై వెళ్లిన కారణంగా, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ గా కళాశాలలో వొకేషనల్ లెక్చరర్ వురిటి జగదీష్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ఎఫ్ఏసీ విభాగంలో ప్రిన్సిపాల్ గా నియమిస్తూ రాజమండ్రి ఆర్జేడీ ఉత్తర్వులు వెల్లడించారు. ఆయన నియామకం పట్ల అధ్యాపక, అద్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు

## నా భూమి - నా దేశం

### నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం

### సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ప్రతి ఒక్కరు నేల తల్లికి వందనం చేస్తూ , అమరవీరులను స్మరించుకోవాలని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. శుక్రవారం అచ్యుతాపురం శివారు కొనెంపాలెం గ్రామంలో నా భూమి నా దేశం నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమానికి ఎంపీడీవో విజయలక్ష్మి , సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు హాజరయ్యారు . ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు ధారపోసిన వీరులకు నివాళు లర్పించి , ప్రాంగణంలో విద్యార్థులు మొక్కలు నాటారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమ్మాజీ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## బాల్య వివాహాలుపై అవగాహన



రాజాం (విజయభాను న్యూస్) : మండలంలో పొగిరి జెడ్పీ హైస్కూల్లో న్యూఢిల్లీకి చెందిన బాల్య వివాహాల రహిత భారతదేశం, అందరికీ న్యాయం అనే స్వచ్ఛంధ సంస్థ రాజాం సోషల్ వర్క్ కోఆర్డినేటర్ వి. లక్ష్మీనారాయణ బాల్య వివాహాలుపై అవగాహన కల్పించారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులకు పలు అంశాలు వివరించారు. వృక్తత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చైల్డ్ మ్యారేజీ, చైల్డ్ వర్క్, చైల్డ్ లైంగిక వేధింపులు, మహిళల అక్రమ రవాణా గురించి ప్రతిజ్ఞ చేయించారు. వైసీబీ తరుపున ఈకార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. న్యూ ఢిల్లీకి చెందిన కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స ఫండ్ సాయంతో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ఈకార్యక్రమాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్.సత్యన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

### క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

భారత జాతీయోద్యమంలో ఒక ప్రధాన ఘట్టంగా నిలిచిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా క్విట్ కార్పొరేట్ అంటూ ఆగస్టు 9న కార్మిక, రైతు, వ్యవసాయకార్మిక సంఘాలు ఉమ్మడిగా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం స్వాగతించదగినది. సంపద సృష్టి కోసం తమ స్వేదాన్ని చిందించే శ్రామిక ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంఘాలు, సంస్థలూ ఈ కార్యక్రమాలను చేపట్టడం ముదావహం. నరేంద్రమోడీ నేతృత్వంలోని కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనను తిప్పికొట్టడానికి బలమైన ఐక్య ప్రతిఘటన అవసరం. అంతవరకూ అనేక సందర్భాల్లో మొండిగా వ్యవహరించిన మోడీ ప్రభుత్వం ఏడాదికిపైగా సాగిన ఢిల్లీ రైతు ఉద్యమానికి తలొగ్గక తప్పలేదు. తొలిసారి దేశ ప్రజలకు బహిరంగంగా ప్రధాని క్షమాపణ చెప్పారు. రైతు ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఐక్య ఉద్యమాలు సాగాయి, సాగుతున్నాయి. ఆ క్రమంలోనే కేంద్ర ట్రేడ్‌యూనియన్లు, రైతు ఉద్యమానికి సారథ్యం వహించిన సంయుక్త కిసాన్ మోర్చాలోని భాగస్వామ్య సంఘాలు, సంస్థల మధ్య ఐక్యత, ఐక్య కార్యాచరణ పెంపొందాయి. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో, కొన్ని రాష్ట్రాల్లో జిల్లా, తాలూకా స్థాయిలోనూ సదస్సులు, ఉమ్మడి సమావేశాలు నిర్వహించి దశలవారీగా ఉద్యమ కార్యాచరణను రూపొందించడం ద్వారా శ్రామికుల సంఘాలమధ్య ఐక్యత పెంపొందింది. వివిధ రంగాలకు సంబంధించిన శ్రామిక ప్రజల సమస్యల పట్ల పరస్పర సంఘీభావం, ఏకీభావం బలోపేతం కావడం హర్షణీయం.

ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్వేష రాజకీయాలపై ఐక్యంగా పోరాడాలని ఆగస్టు 9 కార్యక్రమాల్లో జనం నినదించారు. దేశంలో నరేంద్ర మోడీ విచ్ఛిన్న రాజకీయాలను ఎదుర్కొనేందుకు కార్మికులు, రైతులనే కాకుండా ఉద్యోగులు, వ్యవసాయ కూలీలను మరింతగా సంఘటితం చేయాలన్నది సత్సంకల్పం. ఇప్పుడున్న కార్పొరేట్ కంపెనీలు బ్రిటీష్‌కు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీని మించి లూటీ చేస్తున్నాయని ఆయా సభల్లో వక్తలు వివరించారు. జాతీయోద్యమంతో ఏ మాత్రం సంబంధంలేని సంఘ్‌పరివార్ శక్తులు ప్రస్తుతం అధికారంలోకి వచ్చి ప్రజల మధ్య మతం పేరుతో విద్వేషాలు సృష్టిస్తున్నాయి. సదస్సు నినాదమైన క్విట్ మోడీ.. సేవ్ ఇండియా నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని నిర్ణయించారు. దోపిడికి వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులను పారద్రోలేందుకు జాతీయోద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని చేపట్టాలన్నారు. కాశ్మీర్, మణిపూర్‌లలో సృష్టించిన మత ఛాందస వాదాన్ని ఇప్పుడు హర్యానాకు తీసుకొచ్చారని, ఈ జాడ్యాన్ని దేశమంతా పాకేలా కుట్ర చేస్తున్నారని వారు సరిగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే విమానాశ్రయాలు, ఎయిర్ ఇండియా, ఓడరేవులను, రోడ్లను అమ్మేసిన నరేంద్ర మోడీ ప్రజల త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కుట్రకు వ్యతిరేకంగా ప్రజల అండదండలతో స్టీల్ కార్మికులు, యావత్ రాష్ట్ర కార్మికవర్గం సాగిస్తున్న పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలి. ప్రత్యేక హోదాను తిరస్కరించి, విభజన హామీలను గాలికొదిలేసి బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే అధికార వైసిపి, ప్రతిపక్షంలోని టిడిపి, జనసేన నిలదీయాల్సిందిపోయి లొంగిపోవడం దివాళాకోరుతనమని ఆ యా సభల్లో వివిధ సంఘాల నేతలు ఎండగట్టడం సరైనదే !

ఈ ఉద్యమం తదుపరి దశగా ఆగస్టు 14 రాత్రి ఆట పాట వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్న పిలుపు సముచితమైనది. శ్రామిక వర్గాల డిమాండ్లపై కేవలం వారు మాత్రమేగాక యావత్ ప్రజానీకమూ ఉద్యమాల్లో పాల్గొనడం అవసరం. అటువంటి విశాల ఉద్యమంగా అభివృద్ధి కావడానికి సాంస్కృతికంగానూ ఏకీభావం రూపొందాలి. అంటే శ్రామికులందరి కుటుంబ సభ్యులూ ఉద్యమాల్లో పాల్గొనాలి, లేదా గట్టి చేదోడునివ్వాలి. సాంస్కృతిక సమ్మేళనాలు అందుకు దోహదపడతాయన్నది నిర్వివాదాంశం. ఆగస్టు 14న చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజలు విస్తృతంగా పాల్గొని, శ్రామికోద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోతారని ఆశిద్దాం. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనకు బుద్ధి చెబుతారని ఆకాంక్షిద్దాం.

## రైతులకు అందుబాటులో అన్ని శాఖల అధికారులు ఉండాలి




రాజాం (విజయభాను న్యూస్) : రైతులుకు అందుబాటులో అన్ని శాఖల అధికారులు ఉంటుండాలని రాజాం ఎమ్ఎల్ఏ కంబాల జోగులు సూచించారు. శుక్రవారం రాజాంలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం వద్ద వ్యవసాయ సలహా మండలి రాజాం చైర్మన్ కోనారి అప్పారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ పనులు పూర్తయ్యే వరకూ అటు వ్యవసాయశాఖ,. ఇటు ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వెల్లడించారు. ఈ శాఖలకు మిగిలిన శాఖల అధికారులు సాయం అందిస్తూ ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ చంద్రరావు, ఏఓ రేనుకాసాయి, తోటపల్లి డీఈఈ నవీన్, ఏఈలు విశ్వేశ్వరరావు, అప్పలనాయుడులు, ఎంపీడీఓ బాసూరీ శంకరరావు, ఏపీఓ సాయిరాం, ఎంపీపీ లావేటి రాజగోపాలనాయుడు, వైస్ ఎంపీపీలు యాలాల వెంకటేష్, నక్క వర్శిణి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ యునిట్ లో విలువైన వైద్యపరికరాలకు రెక్కలు...?

## -శ్రీహరిపురం గుల్లలపాలెం జీవీయంసీ ఆసుపత్రిలో వైనం

## - వైద్యపరికరాలలేమితో రోగులు ఇక్కట్లు

## -విచారణ జరిపించాలని రోగుల డిమాండ్




ములగాడ (విజయభాను న్యూస్)జీవీయంసి జోన్-5 పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం గుల్లలపాలెం జీవీయంసీ ఎఫ్ ఆర్ యు (ఫస్టు రిఫరల్ యునిట్) ఆసుపత్రిలో వైద్యపరికరాల కోరత వెంటాడుతుంది. సరైన వైద్యపరికరాలు లేక వైద్యసేవలు అందకపోవడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కిన్, గైనిక్, దంత, చెవి, ముక్కు, గొంతు తదితర విభాగాలతోపాటు జనరల్ ఫిజిషియన్ వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్న ఆ విభాగాలకు సంబంధించిన వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడంతో మెరుగైన వైద్య సేవలు అందడంలేదని రోగులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. జీవీయంసీతో ఒప్పందం చేసుకున్న సీడ్ యాజమాన్యంలోనే ఎఫ్ ఆర్ యు నిర్వాహణ భాద్యత రెండు నెలల క్రితంవరకు కొనసాగింది. సీడ్ యాజమాన్యం ఆసుపత్రి నిర్వాహన బాధ్యలు తీసుకున్నప్పుడు ఆసుపత్రిలో వైద్య సేవలు నిమిత్తం జీవీయంసీ లక్షల రుపాయల నిధులతో రోగులకు అవసరమైన విలువైన వైద్య పరికరాలు సమకూర్చారు. సెక్షన్ ఆపరేటర్ మిషన్, ఇసిజి మిషన్, లిపిడ్ ప్రొఫైల్ మిషన్, మైక్రో స్కోప్, యునిమా కేన్స్, ఆపరేషన్ కు సంబంధించిన డూమ్ లైట్స్, అంబులెన్స్ మోనిటర్, ఏరేజర్, బెడ్ షీట్స్, రగ్గులు, కుర్చీలు, స్టీల్ బకీట్స్ తదితర లక్షల విలువైన సామగ్రితో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉండేవి. దీంతో రోగులకు అవసరమైన సేవలను వైద్యులు అందించేవారు. అయితే గత రెండునెలల క్రితం ఓప్పందం గడువు పూర్తికావడంతో సీడ్ యాజమాన్యం నిర్వాహణ బాధ్యతలనుంచి తప్పుకుంది. ప్రస్తుతం ఈ బాధ్యతలు సీడ్ యాజమాన్యం నుంచి అధికారికంగా జీవీయంసీతో ఒప్పందం చేసుకున్న అధికారపార్టీ నేతకు చెందిన విజయ (బెహరా) వెల్ఫేర్ సొసైటీ చేతికి చేరింది. దింతో భాధ్యతలను చేపట్టిన సొసైటీ మరింత మెరుగైన వైద్య సేవలు అందించవలసిఉన్న, దానిని పక్కన పెట్టి ఆసుపత్రిలో ఉన్న విలువైన వైద్యపరికరాలపై సొసైటీ కన్నేసి ఒక్కొక్కటి మడతెట్టేసినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రోగుల కోసం జీవీయంసీ లక్షల ప్రజాధనంతో కొన్న విలువైన వైద్యపరికరాలకు రెక్కలు రావడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్య పరికరాలు మాయం వెనుక సొసైటీ హస్తం ఉందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. జీవీయంసీ ప్రధాన వైద్యాధికారులు సైతం అటుగా చూడకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విలువైన సామగ్రి ఆసుపత్రిలో నుంచి మాయం కావడం వెనుక విభాగంలోని పెద్ద తలకాయ హస్తం ఉందని వాదన బలంగా వినిపిస్తుంది. గుట్టు చప్పుడు కాకుండా, బయటకు పొక్కకుండా ఉన్నతాధికారులను సైతం మేనేజ్ చేస్తున్నట్లు కొంతమంది రోగులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన వైద్యశాఖ ఎ మంత్రి, జిల్లా కలెక్టర్, జీవీయంసీ కమీషనర్, విజిలెన్స్అధికారులు దృష్టిపెట్టి తగిన విచారణ చేపట్టాలని, ప్రజాధనంతో కొన్న వైద్యపరికరాలు తిరిగి ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని, మెరుగైన వైద్యం అందించేవిధంగా చర్యలు చేపట్టాలని పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీ




జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, ఆగష్టు 11: మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీతో ఆర్థిక చేయూత లభిస్తుందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రకాశం జిల్లా అమలాపురం పట్టణంలో వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని అక్క చెల్లెమ్మలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను “ప్రజా సంకల్ప యాత్ర” లో చూసి వారి ఉజ్వల భవిష్యత్ కోసం “వై.యస్.ఆర్ సున్నా వడ్డీ “ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమమైన “నవరత్నాల” లో వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకాన్ని చేర్చడం జరిగిందని అన్నారు. ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడు తుందన్నారు. ఈ ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా అక్క చెల్లమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలానే ఉద్దేశం తో ఈ పథకంను తీసుకువచ్చా మని చెప్పారు .

2021-22 ఆర్థిక సంవత్సరంలో సకాలంలో వాయిదా చెల్లించిన అన్ని సంఘాలకు సున్నా వడ్డీ వర్తిస్తుందని, సంఘం అప్పు నిల్వలో రూ.3 లక్షల వరకు సున్నా వడ్డీ వర్తిస్తుందని తెలిపారు. క్యాష్ క్రెడిట్ లిమిట్ ద్వారా అప్పు పొందిన సంఘాలు ప్రతి నెలా, గత నెలాఖరు నాటికి ఉన్న అప్పు నిల్వలలో కనీసం 3శాతం ప్రస్తుత నెలలో చెల్లించి ఉండాలని పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వమే నేరుగా స్వయం సహాయక సంఘం అప్పు ఖాతాకు జమచేయడం జరుగుతుందని చెప్పారు. ఒక వేళ అప్పు ఖాతా క్లోజ్ అయితే సంఘం పొదుపు ఖాతాకు జమచేయబడుతుందని వివరించారు. అంతేకాకుండా ప్రస్తుతం స్వయం సహాయక సంఘాలకు ఇస్తున్న బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లను 13.50 శాతం నుండి 9.50 శాతానికి తగ్గించే విధంగా రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో మాట్లాడటం జరిగిందని సీఎం తెలిపారు. దీనివలన చాలా సంఘాలు అధిక మొత్తంలో తక్కువ వడ్డీ రేటుతో రుణాలను పొంది సుస్థిరమైన జీవనోపాదులు ఏర్పాటుచేసుకొని తద్వారా సంఘ సభ్యులు ఆర్థిక పరిపుష్టిని సాధించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే మూడు విడతలుగా అర్హత గల స్వయం సహాయక సంఘాలకు వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీని నేరుగా అక్క చెల్లెమ్మల తరపున బ్యాంకులకు చెల్లించడం జరిగిందని చెప్పారు.

కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, డిసిఎం ఎస్ చెర్మన్ గొండు కృష్ణ మూర్తి, కళింగకోమటి కార్పొరేషన్ చెర్మెన్ అందవరపు సూరిబాబు, పొందర కూరాకుల కార్పొరేషన్ చెర్మెన్ హైమావతి,

ముందుగా ముఖ్య అతిధి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పథక సంచాలకులు డా. విద్యాసాగర్ ప్రగతి నివేదిక వినిపించారు.

రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రకాశం జిల్లా అమలాపురం పట్టణంలో వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకాన్ని వర్చువల్ విధానంలో ఇచ్చిన సందేశాన్ని అందరూ తిలకించారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవం ఉంటుందో అక్కడే భగంతుని దీవెనలు ఉంటాయి అన్నారు. 26 జిల్లాలో అత్యధికంగా సున్నా వడ్డీ శ్రీకాకుళం జిల్లాకు అందుతుంది అన్నారు. మహిళలకు ఆర్థిక సహాయం అందించి మహిళాభివృద్ధికి సహకారం అందజేస్తున్నారు అన్నారు. ప్రభుత్వం మహిళపై ప్రత్యేక దృష్టి సారించింది మహిళలకే పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇల్లు కావాలన్న, ఇంటి స్థలం కావాలన్న మహిళలకే అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి మహిళా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 45వేల 954 సంఘాల్లోని 5లక్షల 91వేల 923మంది సభ్యుల ఖాతాల్లో రూ.69.50 కోట్లు జమ చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా జిల్లాలో 1లక్షా 20 వేల గృహాలు మహిళలకు అందజేయడం జరిగింది అన్నారు. ప్రతి పథకంలో జిల్లా కలెక్టర్ గా భాగస్వామ్యం అవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. కార్యక్రమంలో అతిధులు లబ్ధిదారులకు నమోనా చెక్కును అందజేశారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఈరోజు సున్నా వడ్డీ కార్యక్రమం ఒక పండగలా చేసుకోవడం ఒక మంచి శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో మహిళలకే 32 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. అమ్మఒడి ద్వారా పిల్లల విద్యాభివృద్ధికి సహాయం అందజేయడమే కాకుండా, విదేశీయ విద్యకు కూడా ఆర్థిక సహాయ అందజేస్తున్నారన్నారు. వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన వైద్య అందజేయడం, వ్యవసాయం పై దృష్టి సారించి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచుతున్నామని పేర్కొన్నారు .

2019-20 సం.లో 40వేల 595 సంఘాల్లోని 4లక్షల 57వేల 913 మంది సభ్యుల ఖాతాలకు రూ.26.91కోట్లు జమ చేయగా,

2020-21సం.లో 44వేల 204 సంఘాల్లోని 4లక్షల 81వేల 399 సభ్యులకు రూ.26.75 కోట్లు జమ అయినట్లు చెప్పారు.

2021-22సం.లో 50వేల 185 సంఘాల్లోని 6లక్షల 71వేల 668 సభ్యులకు రూ.39.30 కోటు జమ అయినటు చెప్పారు.

## ఘనంగా ఇండియన్ బ్యాంక్ 117వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విజయనగరం, ( విజయభాను న్యూస్) : రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ CSR కార్యకలాపాలు మొక్కలు నాటడం. ఇండియన్ బ్యాంక్ 117వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయనగరంలోని రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ బ్యాంక్ జోనల్ మేనేజర్DGM) CH వెంకట రమణారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలకు సుమారు 117 మొక్కలను విరాళంగా అందించారు. CSR కార్యాచరణలో భాగంగా 117 మొక్కలు నాటారు. అలాగే క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. బ్యాంకు AGM (MCB), స్థానిక బ్రాంచ్ మేనేజర్లు, పాఠశాల యాజమాన్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ బ్యాంక్ విద్యార్థులందరికీ వ్రాత పలకలు, స్కెచ్ పెన్నులను స్పాన్సర్ చేసింది. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ వెంకట రమణారావు సిహెచ్, ఇండియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం గురించి విద్యార్థులందరికి వివరిస్తూ పొదుపు అలవాటు యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. పిల్లల పొదుపు పథకం (IB స్మార్ట్ కిడ్ ఖాతా) విద్యా రుణాల ద్వారా భవిష్యత్తులో ఉన్నత చదువుల గురించి సంక్షిప్తంగా అందించారు.



# అంతే - 2023 పోస్టర్ ఆవిష్కరణ




కాకినాడ, ఆగస్ట్ 11: ప్రతిభను ప్రోత్సహించే దిశగా నగదు బహుమానంతో పాటు నూరు శాతం ఉచిత విద్యను పొందేందుకు అవకాశం కల్పిస్తూ నిర్వహించే అంతే- 2023 పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆకాష్ బైజుస్ విద్యాసంస్థలు ప్రకటించాయి. శుక్రవారం కాకినాడ బ్రాంచీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, బిజినెస్ హెడ్ పి ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ, బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్రలు పాల్గొని. అంతే 2023 పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆన్లైన్ ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించేం పోటీ పరీక్షకు దాదాపు 18 లక్షల మంది హాజరవుతారని తెలిపారు. ఆన్లైన్ పరీక్ష రాసేందుకు ఉచితంగా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అఫ్లైన్లో పరీక్ష రాసే వారు మాత్రం సెంటర్కు హాజరవ్వడానికి నామమాత్రంగా 100 రూపాయలు చెల్లించాలని సూచించారు.

9 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఎవరైనా ఈ శిక్షణ పొందేందుకు నిర్వహించే ఫ్లాగ్ పీస్ నేషనల్ స్కాలర్షిప్ పరీక్షకు హాజరు కావచ్చని తెలిపారు. జాతీయ స్థాయి ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష (అంతే 2023) పోటీ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అక్టోబర్ 7-15 మధ్య ఆన్లైన్ పరీక్ష ఆన్లైన్ పరీక్ష అక్టోబర్ 8వ తేదీ, 15వ తేదీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించడానికి శిక్షణ పొందేందుకు అర్హత నిమిత్తం ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఫలితాలు అక్టోబర్ 27, నవంబర్ 3, 8 తేదీలలో మూడు స్థాయిల వారికి ప్రకటిస్తామని రాజేష్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఫణీంద్రలు తెలిపారు.

# నగర పాలక కమిషనర్గా నాగ నరసింహారావు బాధ్యతల స్వీకరణ



కాకినాడ, ఆగస్టు 11: కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్గా సిహెచ్ నాగ నరసింహారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల బదిలీ కావడంతో ఆయన స్థానంలో నాగ నరసింహారావును పూర్తి అదనపు బాధ్యతలతో కమిషనర్గా ప్రభుత్వం నియమించింది. పుర పరిపాలనా శాఖ ఆదేశాల నేపథ్యంలో నాగ నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ను వివిధ విబాగాధిపతులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఇప్పటివరకు నాగ నరసింహారావు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్గా విధులు నిర్వహించారు.

# ప్రకృతి వనరుల కేంద్రం ప్రారంభం



రాజాం (విజయభాను న్యూస్ ) : రాజాం నియోజకవర్గం, రాజాం మండలం నందబలగ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కొర్ను ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ బి.సూర్యనారాయణలు శుక్రవారం ప్రారంభించారు. ఈ షాపు వద్ద రైతులకు అవసరమైన ద్రావణాలు, భీజా అమృతాలు, ప్రకృతి కషాయాలు, ఎల్లో ట్రాప్స్ , పెరమన్ ట్రాప్స్, ద్రవ జీవామృతం కొరకు కవర్లు, కిచెన్ గార్డెన్ విత్తనాలు, ఎస్ టు ఎస్ కిడ్స్ అందుబాటులో ఉంటాయని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత తెలియజేస్తూ శిక్షణ ఇస్తూ అవసరమైన ద్రావణాలను తయారు చేసి రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మరలే విధంగా గ్రామాన్ని మోడల్ గా తయారు చేయడానికి కృషిచేయాలని కోరారు. నేలతల్లి పదికాలాలపాటు పండే విధంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని రసాయనక పురుగు మందులు వాడకం తగ్గాలని సూచించారు. ఈకార్యక్రమంలో పి రేఖ, ఎన్ ఎఫ్ ఏ కిరణ్ కుమార్, ఎం టీ ఎల్ వన్ రమాదేవి, ఐ సి ఆర్ పి కే లక్ష్మి, టి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి



యానం : కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం అయ్యన్న నగర్ ప్రాంతంలో చైల్డ్ లైన్ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువత చెడు వ్యసనాలకు బారిన పడుతున్నారని 18 సంవత్సరాల నిండిన యువకులు ఎక్కువగా మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, యువత విద్యాభ్యాసంలో రాణించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత ఆశయాలకు కృషిచేసి సమాజానికి నేటి యువత ఆదర్శంగా నిలవాలని చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రతినిధులు, హెచ్ నూక రత్నం, ఎం గీత, షరీఫ్, విజయలక్ష్మి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నా భూమి నా దేశం శిలాఫలకం ప్రారంభోత్సవం



అనంతగిరి, విజయభాను న్యూస్, అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ లుంగపర్తి గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నా భూమి నా దేశం శిలాఫలకం ప్రారంభోత్సవం, ఈ కార్యక్రమంలో గౌరవ లుంగపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ జన్ని సన్యాసిరావు గారు అధ్యక్షతన ముఖ్య అతిథులు గా గౌరవ మాజీ జడ్పిటిసి దూరు గంగన్న దొర గారు పాల్గొని పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లుంగపర్తి సెగ్మెంట్ ఎంపీటీసీ మరియు అనంతగిరి మండల వైస్ ఎంపీపీ గారు దూరు జయవర్ధని గారు, లుంగపర్తి పంచాయతీ ఉప సర్పంచ్ దూరు చిన్నారి గారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్,వై.దివ్య మరయు డాక్టర్ మంజు భార్గవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,లుంగపర్తి గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్టాసి ప్రసాద్ గారు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ కొండలరావు ఫీల్డ్ అసిస్టెంట్లు రాంబాబు , శ్యామ్, గ్రామ పెద్దలు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### విద్యుత్ బిల్ లో ట్రూ ఆఫ్ చార్జీలు ఎఫ్.పి.సి.సి.ఏ. అంటూ

# వినియోగదారుల పై బారం వేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమా

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజ



భీమునిపట్నం : విజయభాను న్యూస్ ట్రూ ఆఫ్ చార్జీలు ఎఫ్.పి.సి.సి.ఏ. అంటూ వినియోగదారుల పై బారం వేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమా. అని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అడ్డూ అదుపు లేకుండా వై సి పీ సర్కార్ రాష్ట్ర ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల బాదుడుపై గంటా నూకరాజు మాట్లాడుతూ యూనిట్ చార్జీలు, సర్వీస్ చార్జీలు విన్నాము గాని వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఏ రాష్ట్రం చూపని కొత్తకొత్త చార్జీలను పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అవలంభించని ద్వంద్వ వైఖరి వై సి పి అవలంబిస్తుందని దుయ్యభట్టారు. గత ప్రభుత్వములో వాడుకున్న కరెంటుకి ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీలంటూ బాధడమేంటని అన్నారు. గతంలో వినియోగదారులపై అదనపు భారం పడకూడదనే ఉద్దేశ్యంతో ట్రూ ఆప్ చార్జీలు మినహాయింపు ఇచ్చారని అన్నారు. కానీ నేడు వైకాపా ప్రభుత్వం ఏ విధంగా ప్రజలపై పన్నులు వేద్దామా..? అనే ఆలోచన తప్పా మరొకటి లేదని విమర్శించారు. విద్యుత్ వినియోగదారుడు ఎన్నడూ చూడని విధంగా కరెంటు బిల్లులో ట్రూ ఆఫ్ చార్జీలు అని, ఎఫ్.పి.సి.సి.ఏ అని చూస్తున్నా మని అన్నారు. వాడిన యూనిట్లకు కరెంటు బిల్లు రూ.200 లు ఉంటే రూ.300 లు అదనంగా వివిధ రకాల చార్జీల పేరుతో బాదుడుకు శ్రీకారం చుట్టి పేదల రక్తం పిండేస్తున్నారని అన్నారు.

గత ప్రభుత్వ ములో విద్యుత్ రూ.4-86 పై. లకు కొనుగోలు చేస్తే పిపిఏజగన్ రెడ్డి గగ్గోలు పెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే పిపిఏ లు రద్దు చేశారని అన్నారు.

ఇప్పుడు అంతకంటే ఎక్కువరేటు కి కరెంటు కొనుగోలు చేసి ప్రజలనెత్తిన పిడుగుద్దులు గుద్దుతున్నాడని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏ రంగంలోనైనా ప్రజలను ఏ విధంగా దోచుకుంటుందో అని గంటా నూకరాజు ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

### గిరిజన సంఘం మరియు శారద ట్రస్ట్ ఆద్వర్యంలో

# కాశీపట్నం పాఠశాల ఆవరణలో సేవా కార్యక్రమం

### ముఖ్య అతిధిగా అనంతగిరి జడ్పీటీసి దీసరి గంగరాజు



అనంతగిరి, విజయభాను న్యూస్ : గిరిజన సంఘం మరియు శారద ట్రస్ట్ ముఖ్యులు మెనేజింగ్ డైరెక్టర్ వి.తిరుపతిరావు,షెడ్యూల్డ్ తెగల మరియు షెడ్యూల్డ్ కులాల అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.తౌడన్న, శారద ట్రస్ట్ డైరెక్టర్ ఎమ్.గౌరి శంకర్, గిరిజన సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎస్ క్రిష్ణ మూర్తి,ప్రత్యేక ఆహ్వానితులు యూ.ప్రసాదరావు వారి ఆద్వర్యంలో 16 పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికి నాలుగు నోట్స్ ల చొప్పున మరియు పెన్సిల్స్,పెన్స్,షార్ప్నార్స్,ఎరైజర్స్, మొదలగు సామాగ్రిని సుమారుగా లక్ష రూపాయల ఖర్చుతో కూడిన మెటియల్స్ ఈ సందర్భంగా జడ్పిటీసి దీసరి .గంగరాజు మరియు గిరిజన సంఘం, శారద ట్రస్ట్ ప్రతినిధులు, అనంతగిరి మండల కన్వీనర్ శెట్టి. రాంబాబు గారు కలిసి పంపిణీ చేయడం జరిగింది. జడ్పిటీసి దీసరి. గంగరాజు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తోడ్పడే మరెన్నో సేవాకార్యక్రమాలు గిరిజన ప్రాంతంలో చేయాలని ఈ సందర్భంగా తెలియజేసారు. ట్రస్ట్ ప్రతినిధులు తిరుపతి రావు, తౌడన్న మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పేద విద్యార్థులకు గ్రూప్ 1,2 ప్రత్యేక శిక్షణ మరియు మరెన్నో సేవా కార్యక్రమాలు విస్తృత పరుస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో అనంతగిరి పంచాయతి సూపర్ సర్పంచ్ నాగులు, కాశీపట్నం పంచాయతి కార్యదర్శి వై.రామస్వామి,UTF అధ్యక్షులు.పుడిగి.దేముడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.మల్లికార్జున,నరాజి. మల్లేశ్వర రావు, బి.బి.విజయ, వి.వి ఉషారాణి, గార నారాయణ రావు,రామ చందర్, మురలి, బాలరామ్, శాంతిఅరుణ, దూరు.శాంతి, తిరుమల, సతీష్ పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ పరికరాలు కొత్తవి ఏర్పాటు చేయాలి




భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి బీచ్ వద్ద ఓపెన్ జిమ్ వద్ద జిమ్ కి పరికరాలు పాడైపోయాయనీ, వాటి స్థానములో క్రొత్తవి పెట్టవలసినది గా స్వచ్ఛందసంస్థలు,భీమిలి టెన్నీస్ క్లబ్ మెంబర్స్,ఫాబ్ సభ్యులు, సాగర్ వాకర్స్,లయన్స్ క్లబ్ సభ్యులు కోరారు. దాంతో శుక్రవారం భీమిలి జోనల్ కమీషనర్ బి. రాము సిబ్బందితో వచ్చి పరిశీలించి, నెల రోజులలో క్రొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

అంతేకా కుండా ఓపెన్ డెఫకేషన్ బీచ్ వద్ద సమస్య గా మారిందని, వాటిని అక్కడ పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల సభ్యులుజోనల్ కమీషనర్ కి చెప్పడం జరగగా, వాటికి తగు చర్యలు తీసుకుంటామని జోనల్ కమీషనర్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు సభ్యులు, భీమిలి టెన్నిస్ క్లబ్మెంబర్స్,ఫాబ్ సభ్యులు, సాగర్ వాకర్స్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు 3 వ వార్డు వైస్సార్సీపీ ఇంచార్జి మైలపల్లి షణ్ముఖరావు, కోటమల్లికార్జునరావు, కాళ్ళ సన్నీ, మారోజు గోపి, పార్వతీషం, వెంకటేష్, అప్పలనాయుడు మాష్టారు, సూర్యనారాయణ మాస్టర్, నాగిరెడ్డి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

### గుమ్మకోట సచివాలయ విలేజ్ రెవిన్యూ అధికారి కోటి బాబు



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి, మండలం లోని గుమ్మకోట పంచాయతీ. సచివాలయం లో శుక్రవారం సచివాలయం విలేజి రెవిన్యూ అధికారి కోటిబాబు ఆద్యక్షతన ట్రాక్టర్ల యజమానులతో మిటింగ్ జరపడం జరిగింది సచివాలయం పరిధిలో ఇసుక అక్రమంగా రవాణా చేయటం నేరమని ఇసుక రిసార్ట్స్ కు తరలించడంవలన ముందు ముందు, గిరిజనులు ఇల్లు కట్టు కోవాలంటే ఇసుక దొరకని పరిస్తితి ఏర్పడు తుందని గిరిజన ప్రజలు చాలాఇబ్బంది పడవలసి వస్తుందని ఇకపై రిసార్ట్స్ యజమానులకు ఇసుకతోలి నట్లయిన అనంతగిరి తహసీల్దార్ వారికి తెలియపరిచి వారిపై చర్యలకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో సచివాలయపరిధిలోగల ట్రాక్టర్ల యజమానులు, హాజరయినారు,

# దైవారాధనలో రాగి పాత్ర

ఈ రోజుల్లో కూడా పూజాది కార్యక్రమాలకి వెండి, బంగారు పాత్రలు ఉపయోగించే వారు లేకపోలేదు. అయితే ఒకప్పటికంటే ఇప్పుడు అలాంటివారి సంఖ్య తగ్గిందనే చెప్పాలి. ఇక మధ్యతరగతి వారు కూడా ఇత్తడి - రాగి పాత్రలను వాడటం చాలావరకు తగ్గించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎవరి ఇంట్లో చూసినా స్టీలు పాత్రలే దర్శనమిస్తున్నాయి. పూజకి ఉపయోగించే అన్ని రకాల పాత్రలు నేడు స్టీలులోనే కనిపిస్తున్నాయి. నగిషీ కారణంగా స్టీలు ... ఇనుము అనే భావన కలగనీయదు. ఈ కారణంగానే దీని వాడకం అంతకంతకూ పెరుగుతూపోతోంది.అయితే ఇటు ఆరోగ్యపరంగాను ... అటు ఆధ్యాత్మిక పరంగాను స్టీలు పాత్రలను వాడకూడదని శాస్త్రం చెబుతోంది.



**పూజలకు స్టీల్ పనికిరాదు:**

స్తోమత వుంటే వెండి - బంగారం, లేదంటే ఇత్తడి - రాగి పాత్రలను వాడటమే అన్ని విధాలా మంచిదని చెబుతోంది. స్టీలు ( ఇనుము) శని సంబంధమైన లోహం కనుక, దానికి బదులుగా ఇతరలోహాలతో చేసిన పాత్రలను మాత్రమే పూజకు వాడాలనీ, అప్పుడే ఎలాంటి దోషాలు లేని పరిపూర్ణమైన ఫలితాలను పొందవచ్చని స్పష్టం చేస్తోంది.

**రాగితో ఆరోగ్యం బోలెడు:**

గతంలో రాగి చెంబు, రాగి బిందె, రాగి గ్లాసు, రాగి ప్లేటు ఇలా ఎక్కువగా రాగి వస్తువులనే వాడే వారు. కాని నేడు ఫ్యాషన్ ఎక్కువయ్యి ప్లాస్టిక్ వచ్చిపడింది. దాంతో రాగి పాత్రల వాడకం బాగా తగ్గిపోయింది. నీళ్ళు తాగాలంటే ప్లాస్టిక్ బాటిల్స్, లంచ్ బాక్సులు కూడా ప్లాస్టికే. నేటి ఇళ్ళు మొత్తం ప్లాస్టిక్ సామానుల మయమైపోయాయి. అయితే రాగి పాత్రలు వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

రాగిలో యాంటి బ్యాక్టీరియల్ నేచర్ ఉంటుంది. రాగితో చేసిన పాత్రలలో సూక్ష్మ క్రిములు చేరే అవకాశం ఉండదు. కాబట్టి ఇందులో నిల్వచేసే పదార్థాలు చెడిపోయే అవకాశాలు చాలా తక్కువ.

మనకి వచ్చే చాలా రోగాలకి నీటి కాలుష్యం ముఖ్యమైన కారణం. రాగి పాత్రలలో నీళ్ళు ఉంచితే అందులో క్రిములు చేరే అవకాశం చాలా అరుదు. అందుకే పాత రోజుల్లో రాగి బిందెలు వాడేవారు.

చెవులు కుట్టినప్పుడు కూడా చిన్న పిల్లలకి కొన్ని చోట్ల మొదటిసారి రాగి తీగలు చుడతారు. ఎందుకంటే పుండు పడకుండా ఉండటానికి. రాగికి వున్న ఆంటి బ్యాక్టీరియల్ లక్షణం పిల్లలకు ఆ ప్రమాదం రాకుండా చేస్తుంది.

గతంలో నీళ్ళు వేడి చేసుకోవడానికి రాగితో చేసిన బాయిలర్లు వాడే వాళ్ళు. ఇందులో వేడి చేసిన నీరు వాడడం వల్ల చర్మ సంబంధిత రోగాలు కూడా తగ్గేవని రుజువు చెయ్యబడ్డాయి.

రాగి చెంబులో రాత్రి నీరు వుంచి పగలు నిద్ర లేవగానే తాగితే చాలా చాలా మంచిది. అలా తాగితే కడు పులో వున్న చెడు అంతా మూత్రం ద్వారా బయటకి వచ్చేస్తుందట. ఈ అలవాటు వల్ల గ్యాస్, కిడ్నీ, లివర్ సమస్యలు కూడా తగ్గిపోతాయి.

బ్రిటిష్‌కి చెందిన ఒక యూనివర్సిటీ వాళ్ళు కూడా రాగిపాత్రలలో ఉంచిన నీటిపై పరిశోధన జరిపి పైన పేర్కొన్న విషయాలు నిజమని నిరూపించారు.

**పరగడుపున రాగి పాత్రలో నీళ్లు:**


రాత్రి రాగి చెంబులో మంచి నీళ్ళు వుంచి పరగడుపున తాగితే హాయిగా జీవించవచ్చు. రాత్రి నిద్ర పోయేముందు అర లీటర్ నుండి లీటర్ ఉండే రాగి చెంబు నిండా మంచినీళ్ళు పోసి మంచం పక్కనే పెట్టుకోవాలి ఉదయం నిద్ర లేచి లేవగానే రెండు సార్లు పుక్కిలించి ఊసి ఆ రాగి చెంబులోని నీళ్లు తాగాలి . దీనివల్ల 15 నిమిషాల నుండి అర గంటలోపు సుఖ విరోచనం అవుతుంది. గ్యాస్, కడుపుబ్బరము, కడుపులో మంట, మలబద్ధకం, తేపులు, మొదలైన బాధలన్నీ ఈ అలవాటుతో ఎటువంటి ఔషదాలు వాడే పని లేకుండా పూర్తిగా తగ్గిపోతాయి. మలబద్ధకం అనేది అన్ని వ్యాధుల్ని కలిగించడానికి మూలకారణం కాబట్టి ఈ అలవాటు తో మలబద్ధకం నివారించుకుంటే హాయిగా జీవించవచ్చు.

**ఘనమైన రాగి చరిత్ర:**

ఇక రాగి చెంబులో నీళ్ళే ఎందుకు తాగాలి వేరేవి ఉన్నాయి కదా అని కొందరికి సందేహం రావచ్చు . రాగి గురించి వరాహ పురాణంలో వివరంగా ఉంది ఈ రాగి ఏడువేల యుగాల క్రితమే విష్ణు మాయ కారణంగా పుట్టింది .

# యోగాతో అనునిత్యం ఆరోగ్యం

తరుచుగా అనారోగ్యాలకు గురయ్యే మహిళలు నిత్యం యోగా చేయడం మూలంగా అరోగ్యం కుదుటపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ రకాల యోగాసనాల మూలంగా శరీరం, వమనసు రెండు కూడా ప్రశాంతంగా ఉంటాయని వారంటున్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎంతోగానో ఉపయోగపడుతుందని, మహిళలు ఇంటి పట్టునే ఉండి ప్రతిరోజు ఈ యోగాను చేయడం మూలంగా అన్ని రకాల సమస్యలు పరిష్కారమవుతాయని వారంటున్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం గురించి ఈ వారం తెలుసుకుందాం.



ప్రాణం + ఆయామం = ప్రాణాయామం. ప్రాణమంటే జీవన శక్తి. ఆయామం అంటే విస్తరింపచేయుట లేక నియంత్రించి ఉంచుట అని అర్థం. పతంజలి మహర్షి ప్రసాదించిన యోగ సూత్ర ప్రకారం శ్వాస, ప్రశ్వాసల్ని నియంత్రించి ఉంచడమే ప్రాణాయామం అని నిర్థారించడం జరిగింది. లోనికి పీల్చే గాలిని శ్వాస అని, బయటికి వదిలే గాలిని ప్రశ్వాస అని అంటారు. శ్వాస ప్రశ్వాసల్ని నియంత్రించడం, క్రమబద్దం చేయడం ద్వారా అంతర్గత సూక్ష్మప్రాణాన్ని కూడా అదుపులో ఉంచవచ్చు.

**నియమబద్ధంగా**

నాడీమండలం, రక్త ప్రసార ధమనులు, జీర్ణకోశం, మూత్రకోశం మొదలుగా గల వాటన్నిటి యందు ప్రాణం సంచరిస్తూ ఉంటుంది. ప్రాణాయామం వల్ల వాటన్నింటికి శక్తి, రక్షణ కల్పిస్తాయి. కనుకనే ప్రాణాయామేన యుక్తేన సర్వరోగ క్షయ భవేత్'' అంటే ప్రాణాయామం నియమబద్ధంగా ఆచరిస్తే సర్వరోగాలు హరించిపోతాయి అను సూత్రం ప్రచలితం అయింది. ప్రాణానికి ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానమను 5 రూపాలు ఉన్నాయి. ప్రాణానికి స్థానం హృద యం. అపానానికి స్థానం గుదం. సమానానికి స్థానం నాభి. ఉదనానికి స్థానం కంఠం. వ్యానానికి స్థానం శరీరమంతా. శ్వాసక్రియకు ప్రాణం, విసర్జన క్రియకు అపానం, పాచన క్రియకు సమానం, కంఠశక్తికి ఉదానం, రక్తప్రసార క్రియకు వ్యానం తోడ్పడుతాయి.

**రేచకం-పూరకం**

శ్వాసను బయటకు వదిలే క్రియను రేచకం అని, లోపలకి పీల్చే క్రియను పూరకం అని, లోపల గాలిని ఉంచడాన్ని అంతర్ పూరకం అని, తిరిగి బయ టకి వదిలి ఆపి ఉంచడాన్ని బాహ్యకుంభకం అని అంటారు. ఈ క్రియలు ప్రాణాయామానికి సాధనాలు. మెడికల్ సైన్స్ ప్రకారం రెండు ముక్కు రంధ్రాల ప్రయోజనం ఒక్కటే. కాని యోగులు ఈ రెండింటికి మధ్య గల భేదం గ్రహించారు. వారి పరిశోధన ప్రకారం కుడి ముక్కు రంధ్రాన్నుంచి నడిచే గాలి కొద్దిగా ఉష్ణం కలిగిస్తుంది. అందువల్ల దీన్ని వారు సూర్య నాడి లేక సూర్య స్వరం అని అన్నారు. అట్లే ఎడమ ముక్కు రంధ్రం ప్రభావం వల్ల చల్లని దనం అందువల్ల దాన్ని చంద్రనాడి లేక చంద్రస్వరం అని అన్నారు. ఈ రెండిటికి మధ్య సమన్వయం సాదించుటకు యోగ శాస్త్రంలో ప్రాధాన్యం ఇవ్వబడింది. హ అను అక్షరం చంద్రుడికి, ట అను అక్షరం సూర్యు డికి గుర్తుగా నిర్ధారించారు. అందువల్ల హఠ యోగం వెలువడింది. హఠ యోగ మంటే చంద్ర సూర్య నాడులకు సంబంధించిన విజ్ఞానం అన్నమాట. హఠం అనగాబలవంతం అనికాదు. ప్రాణాయామ విజ్ఞానమంతా చంద్ర, సూర్య స్వరాలకు సంబంధించినదే.


### ప్రాణాయామం వల్ల కలిగే ప్రయోజనాలు...

1. ఊపిరితిత్తులు బాగా పనిచేస్తాయి.
2. శరీరానికి ప్రాణవాయువు బాగా లభిస్తుంది.
3 . రక్త శుద్ధి జరిగి అందలి చెడు అంతా బయటికి వెళ్లిపోతుంది.
4 . గుండెకు సత్తువ లభిస్తుంది.
5 . మెదడు చురుగ్గా పనిచేస్తుంది.
6 . ప్రేగులు, నరాలు, నాడులు శుభ్ర పడతాయి.
8 . శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
9 . ఆయుష్షు పెరుగుతుంది. ఇది అన్నిటికంటే మించిన విశేషం.

తీసుకోవలసిన జాగ్రత్తలు

- మైదానంలోగాని, తోటలోగాని, తలుపులు తెరచియున్న గదిలోగాని, కంబళీ లేక బట్ట లేక ఏదేనీ ఆసనం మీద కూర్చొని ప్రాణాయామం చేయాలి.
- గాలి విపరీతంగా వీస్తూ ఉంటే ఆ గాలి మధ్య ప్రాణాయామం చేయకూడదు.- మురికిగా ఉన్న చోట, దుర్వాసన వస్తున్న చోట, పొగ వస్తున్న చోట ప్రాణాయా మం చేయకూడదు.
- సిగరెట్టు, బీడి, చుట్టపొగ వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు.
- పొట్ట నిండుగా ఉన్నపుడు ప్రాణాయామం చేయకూడదు.
- ప్రాణాయామం చేసే ముందు, చేసిన తరువాత కూడా ఇతర యోగాసనాలు వేయవచ్చు. అయితే చివర శవాసనం వేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి.

# ఈ అవగాహన అత్యవసరమే..!



మీరు మిత్రుడితో కలిసి మాట్లాడుకుంటూ రోడ్డుమీద నడుస్తున్నారు. అకస్మాత్తుగా అతడు స్పృహ తప్పాడు... ఏం చెయ్యాలి? ఇంట్లో ఒక్కసారిగా తాతయ్య మాటల్లో తడబాటు కనిపించింది... ఎందుకని? ఆ మార్పు ప్రమాదకరమా? రోడ్డు మీద వెళ్తున్నపుడు అకస్మాత్తుగా ఒకరు ఫిట్స్‌తో పడిపోయారు... మనం ఏదైనా సాయం చెయ్యగలమా? ఎప్పుడూ లేనిది కడుపు పై భాగంలో నొప్పి అసిడిటి కావచ్చని అనుకుంటాము... అది నిజంగా అసిడిటినే అయి ఉంటుందా..? లేక మరేదైనా ప్రమాదకరక స్థితి కాదు కదా? ఇలాంటి వన్నీ ఒక్కోసారి అత్యవసర పరిస్థితులకు దారి తియ్యవచ్చు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం.., సమయానికి స్పందించడం... గురించిన వివరాలు

అత్యవసర పరిస్థితి చెప్పి రాదు; అది ఎప్పుడైనా ఎదురు కావచ్చు. ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎవరికైనా ఏర్పడనూ వచ్చు. అలాంటి స్థితిని ఎదుర్కోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. అది మనతో ఉన్న వారు అకస్మాత్తుగా స్పృహ తప్పటం, ఎవరికైనా షాక్ కొట్టడం, ఎవరైనా పై నుంచి కింద పడిపోవడం, ఎప్పుడూ లేని విధంగా కడుపులో నొప్పి రావడం, ఇంట్లో ఎవరికైనా స్ట్రోక్ రావడం, రోడ్డు మీద ఎవరికైనా ఫిట్స్ రావడం ఇలా అత్యవసర స్థితి ఎప్పుడైనా ఏరూపంలోనైనా ఎదురు కావచ్చు. అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు ఎలా స్పందించాలనే విషయాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.

**స్పృహ తప్పితే...**

అనుకోకుండా మన వెంట ఉన్న వారు స్పృహ తప్పి పడిపోతే ముందుగా మనకు చాలా కంగారు కలుగుతుంది. ఏం చెయ్యాలో తోచదు. అయ్యో...అయ్యో... అనడం మినహా వెంటనే కర్తవ్యం బోధపడదు. అయితే స్పృహ తప్పిన వారిని ప్రమాదం నుంచి బయట పడెయ్యాలంటే అన్నింటికంటే ముందుగా మనం అలా కంగారు పడకుండా ఉండడం అవసరం. ఒకవేళ కంగారు పడినా వెంటనే సర్దుకోవాలి. పడిపోయిన వారిని గట్టిగా కుదిపి లేపి చూడాలి. గట్టిగా వారి పేరు పెట్టి పిలవాలి. ఒకవేళ వారు స్పందించగలిగితే అది ఒకింత మేలైన స్థితిగా భావించవచ్చు. ఎలాంటి స్పందన లేకపోయినట్టయితే సాయం కోసం ఎవరినైనా అభ్యర్థించడం మంచిది. గొంతు కింద చెయ్యి పెట్టి అక్కడ కొట్టుకునే నాడిని పరీక్షించి చూడాలి. ఇక్కడ కొట్టుకునే నాడిని కెరొటెడ్ పల్స్ అంటారు. అక్కడి నాడీ స్పందన కనిపించకపోతే వెంటనే కార్డియోపల్మనరీ రీ సజిటేషన్(సీపీఆర్) అనే ప్రథమ చికిత్స చెయ్యాలి. ఇందులో భాగంగా ఒకచేతి మీద మరో చేతిని ఉంచి బాధితుడి ఛాతి మధ్య భాగంలో బలంగా ఒత్తిడి కలిగించాలి. ఈ ఒత్తిడి ఎంత బలంగా ఉండాలంటే లోపలికి ఛాతిని ఒత్తినపుడు అది దాదాపు రెండు అంగుళాల మేర లోపలికి వెళ్లాలి. అలా 30 సార్లు ఒత్తిడి కలిగించిన తర్వాత బాధితుడి ముక్కు మూసేసి నోటిని నోటితో మూసేసి బలంగా రెండు సార్లు ఊపిరి తిత్తులలలోకి గాలి ఊదాలి. ఇలా వంద సార్ల వరకు ఒత్తిడి కలిగించాలి. గాలి ఊదాలి. ఇది 30:2 నిష్పత్తిలో ఉండాలి. అంటే 30 సార్లు ఒత్తిడి కలిగించి 2 సార్లు గాలి ఊదాలి. ఇలా 5 నిమిషాలు చేసి తిరిగి సీపీఆర్ కొనసాగించాలి. నాడి తిరిగి కొట్టుకోవడం మొదలు పెట్టే వరకు ఈ చికిత్స కొనసాగించాలి.

ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫ్యూజర్ ఉపయోగిం చవచ్చు. ఇది ఆ సమయంలో షాక్ అవసరమా కాదా అనేది కూడా నిర్ణయిస్తుంది. దీనిలో మూడు బటన్స్ ఉంటాయి. మొదటిది ప్యాడ్స్‌ను బాధితులకు అమర్చడానికి, రెండోది హృదయస్పందనను విశ్లేషించడానికి, మూడోది షాక్ అవసరమా కాదా నిర్ణయించడానికి ఉపయోగపడతాయి. దీనిని ఎవరైనా ఉపయోగించవచ్చు. నిజానికి ఇది అన్ని పబ్లిక్ ప్లేస్‌లలో అందుబాటులో ఉండాలి. **మూర్ఛ** మూర్ఛతో బాధపడేవారిని చూసినపుడు చాలా భయం కలుగుతుంది. ఎలా స్పందించాలో కూడా అర్థం కాదు. అందరూ ఒకరకమైన ఆందోళనతో చుట్టూ చేరతారు. కొంత మంది కాస్త ధైర్యం చేసి వారి చేతికి ఏ ఇనుప వస్తువునో, తాళం చేతుల గుత్తినో అందించేందుకు ప్రయత్నం చేస్తారు. అయితే దీనితో పెద్దగా ప్రయోజనం లేదనేది నిపుణుల మాట. ఎవరికైనా మూర్ఛ వచ్చినపుడు కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు పాటించడం వల్ల రోగికి కొంత ఉపశమనం కలిగించిన వారిమవుతాము.

-మూర్ఛ వచ్చిన వారి చుట్టూ గుంపు కట్ట కూడదు.

-వారిని ఒడిసి పట్టుకునే ప్రయత్నం కూడా చెయ్యొద్దు, దగ్గరలో ఏవైనా గాయపరిచే వస్తువులు ఉంటే వాటిని దూరంగా తీసేస్తే చాలు

-మూర్ఛ నుంచి బయటపడిన వెంటనే తినడానికి ఏమీ ఇవ్వ కూడదు -ఒక వైపుగా తిప్పి పడుకోబెట్టడం వల్ల మూర్ఛ సమయంలో వారి నోట్లోకి వచ్చిన లాలాజలం వంటి స్రావాలు ఊపిరితిత్తుల్లో చేరకుండా నివారించవచ్చు. అది ఎడమ వైపు తిప్పి పడుకోబెడితే మరీ మంచిది.

# టెన్షన్ జయించాలంటే ..



ఈ రోజుల్లో పసివాడు మొదలుకొనిపండుముసలి వరకు అందరూ ప్రతిదినం అనేకమార్లు వల్లించే మాట ఇది. ప్రతి దానికీ ఏదో తెలియనిఆందోళన. ఫలితంగా యవ్వన దశలోనేవివిధశారీరక,మానసికరుగ్మతలు.ఆధునిక జీవన విధానంలో సంక్లిష్టత వల్ల ఏర్పడుతున్న దు:స్థితి ఇది. ఒకవైపు సాంకేతిక వైజ్ఞానిక ప్రగతి, నవ నాగరికత వల్ల ఏర్పాటౌతున్న సుఖభోగాల...ఎన్నిఉన్నాఉద్విగ్నం, బెంగ, దిగులుకొత్త కొత్త తరహాల్లోఎదురౌతున్నాయివీటికి కారణాలేమిటి? పరిష్కారమేమిటి?.. మానసిక స్థైర్యం కొరవడటమే ఈ పరిస్థికి కారణం. నిజానికి దీనికి పరిష్కారం- పూర్తిగా ఆధారపడదగినది - మన పూర్వీకులే మనకు ఇచ్చారు. బాల్యం నుండే పెంచి పోషించుకుంటున్న పోటీ ప్రవృత్తిని ఒకరిని మించి పోవాలనే తాపత్రయం, అన్నిభోగసాధన లు తమకుఅందుబాటులో ఉండాలనే లాలస... ఈ విధమైన దృక్పథాలవలన అశాంతికి లోనౌతున్నాడు నవీన మానవుడు. ఆధ్యాత్మిక ధార్మిక ఆలోచనారవళినిపెంపొందించు కోవడమే దీనికి పరిష్కారం. ఎటువంటి పరిస్థితి ఎదురైనా వెంటనే ప్రతికూలం (Negative) గా స్పందించకుండా, ప్రశాంతతని కోల్పోకుండా మసలగలిగే అనుకూల (Positive) ధోరణిని అభ్యాసం చేయాలి.

ఎవరు ఆదర్శం?ఈ మానవలోకానికి 'మిశ్ర' లోకం అని పేరు. సుఖదు:ఖ మిశ్రణమే ఇహలోక వైఖరి. ఈ అనుభవాలకి ఎలా స్పందించాలి?

**దు:ఖేష్వనుద్విగ్నమనా: సుఖేషు విగత స్పృహ:।**
**వీతరాగ భయక్రోధ: స్థిత నీర్మునిరుచ్యతే ॥**

"దు:ఖంలో మనస్సు ఉద్విగ్నం చెందకుండా, సుఖాలలో అంటుకొని పొంగిపోకుండా, మోహం, క్రోధం, భయం వంటి వికారాలకు లోనుకాకుండా ఉండేవాడే స్థితప్రజ్ఞుడు" అని గీతాచార్యుని మాట జ్ఞాని మన:స్థితి 'సంయమనం' 'సమతుల్యం'గా ఉంటుంది. అలాంటి యోగిని మనం ఆదర్శంగా తీసుకొని పురోగమించిడం సుఖజీవన మార్గం. కానీ మనం అధిక సంపన్నుల్నీ, కీర్తిమంతుల్నీ మనకు 'మోడల్స్' గా ఎంచుకుంటాంగానీ, గొప్ప వ్యక్తిత్వాలను ఆదర్శాలుగా భావించం.పైగా మానసిక దృఢత్వమనేది ఏదో ఆధ్యాత్మిక వాదంగా పరిగణిస్తాం గానీ మానవుని వికాస వ్యక్తిత్వంగా లెక్కించం. ఆందోళన ముందువెనుకల్ని ఆలోచించనీయదు. కార్యశీలతకు భంగకరం కూడా. దూరాన వస్తున్న రామలక్ష్మణుల్ని మొదటి సారిగా చూసిన సుగ్రీవుడు విపరీతమైన టెన్షన్‌కి (ఉద్విగ్నానికి) లోనై, అటూ ఇటూ పచార్లు చేస్తుండగా, హనుమంతుడు గమనించి-" నువ్వు ప్రశాంతతని కోల్పోతే ఏపనీ చేయలేవు. వారిద్దర్నీ చూసి, 'వాలి నీ పైకి పంపిన బలవంతులైన యోధులు' అని నిర్ణయించుకొని భయపడుతున్నావు. కానీ అది రూఢి కాలేదు. ఏమీ తేలకుండానే ఉద్విగ్నపడే మనస్తత్వమున్న వాడు కార్యదక్షుడు కాలేడు" అని మందలించి, తాను స్వయంగా వెళ్ళి, రామలక్ష్మణుల సమాచారం గ్రహించాడు. వారిని సుగ్రీవునికి మిత్రులుగా చేసి మహోపకారం చేశాడు. కేవలం కథా దృష్టితో చూస్తే -మారీచుడు మాయాజాలంతో రాముని కంఠస్వరాన్ని అనుకరిస్తూ అరచిన ధ్వనికి - వేగిరపడిని సీతమ్మ ఆందోళనే మాటల్లో వర్ణించలేనంత టెన్షన్‌కి గురయింది. ఆ టెన్షనే చికరికి ఆమె అపహరణం వరకు దారితీసింది. భయచకితమైన మానసిక స్థితిలో తీసుకొనే నిర్ణయాలు ప్రమాదాలకి దారితీస్తాయి.

జరగవలసింది జరగకమానదు - అనే ధోరణి ఒక విధంగా మనశ్శాంతినీ, ఊరటనీ ఇస్తుందనేది వాస్తవమే. కానీ ఈ ధోరణి మన ప్రయత్నాన్ని కుంటుపరచదా? అని కొందరి సందేహం. ఏ సిద్ధాంతాన్నైనా ఎలా, ఎంతవరకు స్వీకరించాలి? అనేది మనయుక్తిపై ఆధారపడి ఉంటుంది భారతీయుల కర్మ సిద్ధాంతాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే చక్కని మన:స్థితిని ఏర్పడుతుంది. కర్మకు తగ్గ ఫలితం అనుభవించక తప్పదు. మన ప్రయత్నం మనం చేసినా తొలగించలేని దానినే ప్రారబ్ధం అంటాం. పురుష ప్రయత్నం తో చేసినదే కదా! ఇది వరకటి కర్మలఫలానికే 'అదృష్టం' 'దైవం' 'భాగ్యం' అని పేరు. ప్రపంచంలో అందరూ ఒకేలా ఉండరు. ఎవరి 'అదృష్టం' వారిది. అలాగని ప్రయత్నం మానం. ప్రయత్నానికి 'పౌరుషం' అని పేరు. మన ప్రయత్నం దృఢంగా, ఏకాగ్రంగా, పట్టుదలగా ఉంటే అదృష్టాన్ని కూడా మార్చవచ్చు అని శాస్త్రం. 'అదృష్టం ఇంతే' అని సరిపెట్టుకునే స్థితి మనసుకి శాంతినిస్తుంది. పట్టుదలగా కృషి చేసేవాడూ ఆందోళనని ప్రక్కకి పెడతాడు.రెండింటికీ చెందని బలహీనుడే అశాంతి పాలవుతాడు. మన కృషికి తగినదీ, మన అవసరాలను తీర్చేదీ అయిన సంపాదనతో తృప్తిపడడం నేర్చుకోవాలి. పోటీ, ఆందోళన లేకుండా ధర్మబద్ధంగా ప్రయత్నించడానికి సాధన చేయాలి. కొందరు ఎల్లప్పుడూ తామున్న ఉద్యోగం, స్థితి విషయంలో అసంతృప్తి గానే గడుపుతుంటారు. 'గతిలేక అందులో ఉన్నాం' అనే భావన లో ఉంటారు. ఇది కూడా ఒక విధమైన మానసిక రుగ్మతయే. 'ఎవరెక్కడవుండాలో అక్కడేసరిగ్గాఉంచబడ్డారు' (Everyone is rightly placed) అనే ఆంగ్లనానుడి కర్మ సిద్ధాంతానికి దగ్గరిదే.

## స్థాయి సంఘం సమావేశంలో
# అన్ని అంశాలు ఆమోదం

**- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం అజెండాలో 48 అంశాలు పొందుపరిచారని, అందు అన్ని అంశాలు సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారని చైర్పర్సన్ తెలిపారు.

ఇంజనీర్ విభాగానికి సంబంధించి సుమారు రూ.829.22 లక్షల పనులకు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి సుమారు రూ. 73.15 లక్షలు ఆమోదం తెలిపారని, పట్టణ ప్రణాళిక విభాగానికి సుమారు రూ.65.55లక్షల పనులకు ఆమోదించారని, రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొడిగింపులు తోపాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) ఫణిరామ్, కార్యదర్శి పి. నల్లనయ్య, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, ఆర్జివి కృష్ణ, సింహాచలం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డీసీపీ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఎస్సై ఫిజికల్ ఈవెంట్స్‌కు తేదీలు ఖరారు



అమరావతి: ఏపీలో ఎస్సై ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఫిజికల్ ఈవెంట్ల నిర్వహణకు తేదీలు ఖరారయ్యాయి. అర్హులైన అభ్యర్థులకు ఆగస్టు 28 నుంచి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్టు రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది. దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు విశాఖ, ఏలూరు, గుంటూరు, కర్నూలులో ఏర్పాట్లు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. ఇందుకోసం కాల్‌లెటర్లను ఆగస్టు 14 నుంచి తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సివిల్) పోస్టులకు (పురుషులు, మహిళలు), రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (పురుషులు) పోస్టులకు సంబంధించి 411 ఉద్యోగాలకు గానూ ఫిబ్రవరి 19న రాత పరీక్ష నిర్వహించగా.. 1,51,288 మంది అభ్యర్థులు హాజరైన విషయం తెలిసిందే.

ఈ పరీక్షలో 57,923 మంది అర్హత సాధించగా.. వీరిలో 56,116మంది స్టేజ్-2 ఆన్‌లైన్ ఫాంను సమర్పించారు.

వీరిలో 47,926మంది పురుషులు ఉండగా.. 8190 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు.

## బాలల హక్కులను ఉల్లంఘన లేకుండా చూడాలి

**-జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** బాలల హక్కులను ఉల్లంఘన లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు . శుక్రవారం సాయం త్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలల న్యాయ చట్టం సమీక్ష జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలలను తీర్చిదిద్దే విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, బాలల హక్కులను ఉల్లంఘన లేకుండా చూడాలని కోరారు. వివిధ శాఖల పనితీరును సమీక్షించి తగిన సూచనలు చేసారు.

ఈ కార్యక్రమంలో ఎం.శరత్ బాబు , డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ అధికారి , జువనైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ , డీసీపీ క్రైమ్ , సి.డబ్ల్యు సి సభ్యులు , జె.జె.బి సభ్యులు, పీడీ ఐ సి డి ఎస్ , గర్ల్స్ హోమ్ పర్యవేక్షణాధికారి తదితర అధికారులు పాల్గొన్నారు.

## టీమిండియా జెర్సీపై పాకిస్థాన్ పేరు.. ఎందుకో తెలుసా..?




ఇరుజట్ల కెప్టెన్లు రోహిత్ శర్మ, బాబర్ ఆజాం

భారత్, పాకిస్థాన్ అంటే ఉప్పునిప్పు! ఇరు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ యుద్ధాన్ని తలపిస్తుంది. చిరకాల ప్రత్యర్థుల పోరు కోసం కోట్లాది మంది ఆతృతగా ఎదురుచూస్తుంటారు. రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్, పాక్ మధ్య గత కొన్నేండ్లుగా ద్వైపాక్షిక సిరీస్ లు జరుగడం లేదు. ఐసీసీ టోర్నీలతో పాటు ఆసియా కప్ లాంటి టోర్నీల్లోనే దాయాదులు ముఖాముఖి తలపడుతున్నాయి. ఈ నెలాఖర్లో మొదలవుతున్న ప్రతిష్ఠాత్మక ఆసియా కప్‌లో భారత్, పాక్ ఢీ కొంటున్నాయి. అయితే ఆతిథ్య హోదాలో ఉన్న పాకిస్థాన్ పేరు టీమ్‌ఇండియా క్రికెటర్ల జెర్సీ లపై కనిపించనుంది. ఆసియా కప్ లోగో పై పాకిస్థాన్ అంటూ ప్రత్యక్షం కానుంది షెడ్యూల్‌ను అనుసరించి టోర్నీలో మ్యాచ్‌లన్నీ పాక్‌లో జరుగాల్సింది. కానీ టీమ్‌ఇండియా ససేమిరా అనడంతో ఆసియా క్రికెట్ కౌన్సిల్ మధ్యేమార్గంగా పాక్‌తో పాటు శ్రీలంకకు కొన్ని మ్యాచ్‌లు కేటాయించింది. దీంతో పాక్‌లో కాకుండా భారత్ తమ మ్యాచ్‌లన్నీ లంకలో ఆడనుందివన్డే ప్రపంచ కప్ పోటీలకు సన్నాహకంగా భావిస్తున్న ఆసియా కప్‌లో సెప్టెంబర్ 2న చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరు జరుగనుంది.

ఇప్పటికే రికార్డు స్థాయిలో ఆరుసార్లు ఆసియా విజేతగా నిలిచిన భారత్.. మరోమారు సగర్వంగా కప్‌ను ముద్దాడాలని చూస్తున్నది. ఇదే జరిగితే స్వదేశం వేదికగా వన్డే మెగాటోర్నీకి ముందు రోహిత్‌సేనకు మంచి కిక్ దొరికినట్లే. గతేడాది ఫైనల్ చేరడంలో విఫలమైన టీమ్‌ఇండియా..ఈసారి కచ్చితంగా ట్రోఫీ కైవసం చేసుకునేందుకు తహతహలాడుతున్నది. చూద్దాం ఏం జరుగుతుందో.. వెయిట్ అండ్ సీ.

## గాజువాకలో పవన్ కళ్యాణ్ సభ ఏర్పాట్లు పరిశీలన



గాజువాక( విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్రలో భాగంగా ఈనెల 13న పాత గాజువాక సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త కోన తాతారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అందరికీ అనుకూలంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## శ్రమదానం నిర్వహించిన ఏయూ చరిత్ర విభాగం విద్యార్థులు

**- మ్యూజియంని స్వయంగా సుభ్రం చేసిన విద్యార్థులు**



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం చరిత్ర, ఆర్కియాలజీ విభాగం విద్యార్థులు తమ విభాగంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం విభాగంలోని మ్యూజియం, గ్రంధాలయాలను స్వయంగా శుభ్రం చేసారు. విభాగాధిపతి ఆచార్య సి.హెచ్ మధుసూధన రావు ఆధ్వర్యంలో విద్యార్థులు విభాగాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనులు చేపట్టారు. ఏయూకి త్వరలో నాక్ బృందం పర్యటించనుంది. ఈ నేపథ్యంలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన మ్యూజియంని శుభ్రంచేసి విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న వైయస్ జగన్

- చంద్రబాబు ప్రతిపక్ష హోదాలో గౌరవంగా ఉండాలి
- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర కె కె రాజు
- సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డ్వాక్రా అక్కచెల్లెమ్మలు



సీతమ్మధార (విజయభాను న్యూస్): రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడంతో పాటుగా మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పేర్కొన్నారు. డ్వాక్రా అక్క చెళ్ళమ్మలకు వరుసగా నాలుగో ఏడాది వై.యస్.ఆర్ సున్నా వడ్డీ పథకంపై హర్షం వ్యక్తం చేస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్నారని దానికనుగుణంగా నేడు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారత, మహిళా అభ్యున్నతికి పాటు పడుతున్నారని ఈ క్రమంలో జగన్ చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రజల ప్రయోజనాల గురించి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పని చేస్తుంటే చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను నిలిపివేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు తనకు అనుకూలంగా ఉన్న పత్రికలను వాడుకుంటూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. టిడిపి నాయకులకు 2019లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. చంద్రబాబు ప్రతిపక్ష హోదాలో హుందాగా ఉండాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,కార్పొరేటర్లు కతారి అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, రెయ్యి వెంకట రమణ, బర్కత్ అలి, కె.వి.యన్ శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, పీలా వెంకటలక్ష్మీ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కెవి బాబా, డైరెక్టర్లు పైడి శ్రీను, లబ్ధిదారులు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com